శివరహస్యాంతర్గత కాశీమాహాత్మ్యం

ఉగ్రాఖ్యే సప్తమాంశే – అష్టమోఽధ్యాయః

|| శ్రీమహా గణపతయే నమః ||

|| శ్రీ సామ్బశివాయ నమః |||

|| శ్రీగురుభ్యో నమః ||

|| శ్రీ శివరహస్యం ||

|| ఉగ్రాఖ్యే సప్తమాంశే ||

(పూర్వభాగః)

|| అష్టమోఽధ్యాయః ||

श्रीपार्वत्युवाच -

शिवानन्दमयानन्त ज्ञानवापीतटे शुभे ।

केन पुण्यप्रभावेण दण्डपाणिः स्थिरं स्थितः ।। 1

శ్రీపార్వత్యువాచ -

శివానన్దమయానన్త జ్ఞానవాపీతటే శుభే |

కేన పుణ్యప్రభావేణ దణ్డపాణిః స్థిరం స్థితః || 1 ||

శ్రీపార్వతి, ఉవాచ, శివ! ఆన్దమయ! అనన్త! జ్ఞానవాపీతటే, శుభే, కేన, పుణ్యప్రభావేణ, దణ్డపాణిః, స్థిరం, స్థితః

'శ్రీపార్వతి ఉవాచ' శ్రీపార్వతి పలికెను - ఓ! **శివ!** ఓ! **ఆన్దమయ!** ఓ! **అనన్త!** **'కేన'** ఏ **'పుణ్యప్రభావేణ'** పుణ్యప్రభావముచేత **'దణ్డపాణిః'** దణ్డపాణి **'శుభే'** శుభప్రదమైన **'జ్ఞానవాపీతటే'** జ్ఞానవాపీతీరమున **'స్థిరం'** స్థిరముగా **'స్థితః'** ఉన్నాడు.

శ్రీపార్వతి పలికెను - ఓ! శివ! ఓ! ఆన్దమయ! ఓ! అనన్త! ఏ పుణ్యప్రభావముచేత శుభప్రదమైన జ్ఞానవాపీతీరమున దణ్డపాణి స్థిరముగా ఉన్నాడు.

पुराचीर्णं किमेतेन तपश्चर्या कथं कृता ।

कुत्र स्थितं पुराऽनेन तत्सर्वं वदशङ्कर ।। 2

పురాచీర్ణం కిమేతేన తపశ్చర్యా కథం కృతా |

కుత్ర స్థితం పురాఽనేన తత్సర్వం వదశఙ్కర || 2 ||

పురాచీర్ణం, కిం, ఏతేన, తపః, చర్యా, కథం, కృతా, కుత్ర, స్థితం, పురా, అనేన, తత్, సర్వం, వద, శఙ్కర

'శఙ్కర' ఓ! శఙ్కర! **'ఏతేన'** ఇతనిచేత **'పురా'** పూర్వం **'కిం'** ఏమి **'చీర్ణం'** చేయబడినది? **'తపః'** తపస్సు **'కథం'** ఎలా **'చర్యా'** చేయబడినది? **'పురా'** పూర్వము **'అనేన'** ఇతని చేత **'కుత్ర'** ఎక్కడ **'స్థితం'** ఉండబడినది **'తత్'** అది **'సర్వం'** అంతా **'వద'** చెప్పు.

ఓ! శఙ్కర! పూర్వం ఇతనిచేత ఏమి చేయబడినది? తపస్సు ఎలా చేయబడినది? పూర్వము ఇతని చేత ఎక్కడ ఉండబడినది? అది అంతా చెప్పు.

श्रीशिव उवाच -

हरिकेशवनं नाम काश्यामेकं वरानने ।
शीघ्रसिद्धिकरं रम्यं विलासाश्रयमस्ति मे ॥ 3

శ్రీశివ ఉవాచ -

హరికేశవనం నామ కాశ్యామేకం వరాననే |
శీఘ్రసిద్ధికరం రమ్యం విలాసాశ్రయమస్తిమే || 3 ||

శ్రీశివ, ఉవాచ, హరికేశవనం, నామ, కాశ్యాం, ఏకం, వరాననే, శీఘ్రసిద్ధికరం, రమ్యం, విలాసాశ్రయం, అస్తి, మే

'శ్రీశివ ఉవాచ' శివుడు పలికెను **'వరాననే'** ఓ! శ్రేష్టమైన ముఖము కలిగినదానా! **'శీఘ్రసిద్ధికరం'** తొందరగా సిద్ధిని కలిగించే **'హరికేశవనం'** హరికేశవనము అనే **'నామ'** పేరుగల **'రమ్యం'** రమ్యమైన **'మే'** నాయొక్క **'విలాసాశ్రయం'** విలాసాలకి ఆశ్రయమైన చోటు **'ఏకం'** ఒకటి **'కాశ్యాం'** కాశీలో **'అస్తి'** ఉన్నది.

శివుడు పలికెను - ఓ! శ్రేష్టమైన ముఖము కలిగినదానా! హరికేశవనము అనే పేరుగల రమ్యమైన, తొందరగా సిద్ధిని కలిగించే నా యొక్క విలాసాలకి ఆశ్రయమైన చోటు ఒకటి కాశీలో ఉన్నది.

बिल्वमन्दारपुन्नाग पूगलोध्रद्रुमावृतम् ।
द्राक्षारसालरुद्राक्षकोविदार वनाश्रयम् ॥ 4

బిల్వ-మన్దార-పున్నాగ పూగ-లోధ్ర-ద్రుమావృతమ్ |
ద్రాక్షా-రసాల-రుద్రాక్ష-కోవిదార వనాశ్రయమ్ || 4 ||

బిల్వ-మన్దార-పున్నాగ-పూగ-లోధ్ర, ద్రుమ, ఆవృతమ్, ద్రాక్షా-రసాల-రుద్రాక్ష-కోవిదార, వనాశ్రయమ్

'వనాశ్రయమ్' ఆ వనాశ్రయము **'బిల్వ-మన్దార-పున్నాగ-పూగ-లోధ్ర'** బిల్వము, మందారము, పున్నాగము, వక్క, లొద్దుగ, **'ద్రాక్షా-రసాల-రుద్రాక్ష-కోవిదార'** ద్రాక్ష, మామిడి, రుద్రాక్ష, దేవకాంచనం **'ద్రుమ'** చెట్లతో **'ఆవృతమ్'** చుట్టుముట్టబడినది.

ఆ వనాశ్రయము బిల్వము, మందారము, పున్నాగము, వక్క, లొద్దుగ, ద్రాక్ష, మామిడి, రుద్రాక్ష, దేవకాంచనం చెట్లతో చుట్టుముట్టబడినది.

खर्जूरनारिकेलाम्र करवीरैर्विराजितम् ।
जम्बीरहेमकदलीतालसालसमावृतम् ॥ 5

ఖర్జూర-నారికేలామ్ర కరవీరైర్విరాజితమ్ |
జమ్బీర-హేమ-కదలీతాలసాలసమావృతమ్ || 5 ||

ఖర్జూర-నారికేల-ఆమ్ర-కరవీరైః, విరాజితమ్, జమ్బీర-హేమ-కదలీ-తాల-సాల,సమావృతమ్

'ఖర్జూర-నారికేల-ఆమ్ర-కరవీరైః' ఖర్జూరము, కొబ్బరి, మామిడి, గన్నేరు చెట్లతో **'జమ్బీర-హేమ-కదలీ-తాల-సాల'** నిమ్మ, బంగారురంగు ఫలములుగల(మామిడి), అరటి, తాటి, గుగ్గిలము వంటి చెట్లతో **'సమావృతమ్'** బాగా చుట్టుముట్టబడినది **'విరాజితమ్'** ప్రకాశవంతమైనది.

ఖర్జూరము, కొబ్బరి, మామిడి, గన్నేరు చెట్లతో, నిమ్మ, బంగారురంగు ఫలములుగల(మామిడి), అరటి, తాటి, గుగ్గిలము వంటి చెట్లతో బాగా చుట్టుముట్టబడినది ప్రకాశవంతమైనది.

आम्रातकार्जुनाश्वत्थकेतकीतरुसंवृतम् ।
नानाविधलताकीर्णं नानाद्रुम विराजितम् ॥ 6

ఆమ్రాతకార్జునాశ్వత్థకేతకీ-తరుసంవృతమ్ |
నానావిధలతాకీర్ణం నానాద్రుమ విరాజితమ్ || 6 ||

ఆమ్రాతకార్జునాశ్వత్థకేతకీ-తరు-సంవృతమ్, నానావిధలతాకీర్ణం, నానాద్రుమ, విరాజితమ్

'ఆమ్రాతకార్జునాశ్వత్థకేతకీ' అడివిమామిడి, అర్జున(తెల్ల మద్ది), రావి చెట్లు, మొగలి మొదలైన **'తరు'** చెట్లతో మరియు **'నానావిధలతాకీర్ణం'** బహువిధములైన తీగలతో **'సంవృతమ్'** చుట్టుముట్టబడి **'విరాజితమ్'** ప్రకాశిస్తున్నది.

అడివిమామిడి, అర్జున వృక్షం(తెల్ల మద్ది), రావి, మొగలి మొదలైన చెట్లతో మరియు బహువిధములైన తీగలతో చుట్టుముట్టబడి ప్రకాశిస్తున్నది.

नानाविधलताकुञ्जमञ्जुलं नयनप्रियम् ।
वसन्तप्रमुखानेकै ऋतुभिः संश्रितं सदा ॥ 7

నానావిధలతాకుఞ్జమఞ్జులం నయనప్రియమ్ |
వసన్త-ప్రముఖానేకై ఋతుభిః సంశ్రితం సదా || 7 ||

నానావిధలతాకుఞ్జమఞ్జులం, నయనప్రియమ్, వసన్త-ప్రముఖైః అనేకైః, ఋతుభిః, సంశ్రితం, సదా

'నానావిధలతాకుఞ్జమఞ్జులం' అనేక ప్రకారముల లతలగుంపులతో మండపములా పాకిన తీగలతో **'నయనప్రియమ్'** కంటికి ఇంపుగా **'వసన్త-ప్రముఖైః అనేకైః'** వసంత ఇత్యాది ప్రముఖమైన అనేక **'ఋతుభిః'** ఋతువులచేత **'సదా'** ఎల్లప్పుడూ **'సంశ్రితం'** ఆశ్రయమైనది.

అనేక ప్రకారముల లతలగుంపులతో, మండపములా పాకిన తీగలతో, కంటికి ఇంపుగా, వసంత ఇత్యాది ప్రముఖమైన అనేక ఋతువులచేత ఎల్లప్పుడూ ఆశ్రయమైనది.

नानाविधानेकपुष्पसङ्कुलं सर्वदा शुभम् ।
नानाविधफलाकीर्णं ध्वनि (घन)छायमघापहम् ॥ 8

నానావిధానేకపుష్పసఙ్కులం సర్వదా శుభమ్ |

నానావిధఫలాకీర్ణం ధ్వని ఛాయమఘూపహమ్ || 8 ||

నానావిధ-అనేక-పుష్ప-సఙ్కులం, సర్వదా, శుభమ్, నానావిధ-ఫలాకీర్ణం, ధ్వని, ఛాయం, అఘూపహమ్

'నానావిధ-అనేక-పుష్ప-సఙ్కులం' వివిధములైన అనేక పుష్పములతో వ్యాపించిన ప్రాంగణం **'నానావిధ-ఫలాకీర్ణం'** అనేకములైన వివిధములైన ఫలములతో పరిపూర్ణముగా **'సర్వదా'** ఎల్లవేళలా **'శుభమ్'** మంగళకరమైన **'ధ్వని'** శబ్ధముతో **'ఛాయం'** నీడతో **'అఘూపహమ్'** పాపములను నశింపచేసే విధముగా ఉన్నది.

వివిధములైన అనేక పుష్పములతో వ్యాపించిన ప్రాంగణం, అనేకములైన వివిధములైన ఫలములతో పరిపూర్ణముగా ఎల్లవేళలా మంగళకరమైన శబ్ధముతో నీడతో పాపములను నశింపచేసే విధముగా ఉన్నది.

एतादृशे वने रम्ये हेमराजीविराजितम् ।
रत्नसोपान सम्बन्धं सरः समभवत्प्रिये ॥ 9

ఏతాదృశే వనే రమ్యే హేమరాజీవిరాజితమ్ |

రత్నసోపాన సమ్బన్ధం సరః సమభవత్ప్రియే || 9 ||

ఏతాదృశే, వనే, రమ్యే, హేమరాజీవిరాజితమ్, రత్నసోపాన, సమ్బన్ధం, సరః, సమభవత్, ప్రియే

'ప్రియే' ఓ! ప్రియమైనదానా **'ఏతాదృశే'** ఇలాంటి **'రమ్యే'** రమ్యమైన **'వనే'** వనములో **'హేమరాజీవిరాజితమ్'** బంగారు రేకులతో **'రత్నసోపానసమ్బన్ధం'** రత్నములతో నిర్మించినమెట్లతో **'సరః'** సరస్సు **'సమభవత్'** ఉత్పన్నమైనది.

ఓ! ప్రియమైనదానా! ఇలాంటి రమ్యమైన వనములో బంగారు రేకులతో రత్నములతో నిర్మించినమెట్లతో సరస్సు ఉత్పన్నమైనది.

चलद्विमल कल्लोलकुलसङ्कुलितं सदा ।
परागपूर्णं परितः सरः सुरवरार्चितम् ॥ 10

చలద్విమల కల్లోలకులసఙ్కులితం సదా |

పరాగపూర్ణం పరితః సరః సురవరార్చితమ్ || 10 ||

చలత్-విమల-కల్లోల-కుల-సఙ్కులితం, సదా, పరాగపూర్ణం, పరితః, సరః, సురవరార్చితమ్

'చలత్-విమల-కల్లోల-కుల-సఙ్కులితం' చంచల నిర్మల తరంగముల గుంపులతో వ్యాపించిన **'సదా'** ఎల్లవేళలా **'పరితః'** చుట్టూ **'పరాగపూర్ణం'** పుప్పొడితో ఉన్న ఆ **'సరః'** సరస్సు **'సురవరార్చితమ్'** దేవశ్రేష్ఠులతో అర్చింపబడుతున్నది.

చంచల నిర్మల తరంగముల గుంపులతో వ్యాపించిన ఎల్లవేళలా చుట్టూ పుప్పొడితో ఉన్న ఆ సరస్సు దేవశ్రేష్ఠులతో అర్చింపబడుతున్నది.

तत्प्रान्तदेशेसरितं (देशं परितः)शैवाः शिवपरायणाः ।
भस्मोद्धूलितसर्वाङ्गास्त्रिपुण्ड्राङ्कितमस्तकाः ॥ 11

తత్ప్రాన్తదేశేసరితం(దేశం పరితః) శైవాః శివపరాయణాః |

భస్మోద్ధూలితసర్వాఙ్గాస్త్రిపుణ్డ్రాఙ్కితమస్తకాః || 11 ||

తత్, ప్రాన్తదేశే, సరితం, శైవాః, శివపరాయణాః, భస్మోద్ధూలిత-సర్వాఙ్గాః, త్రిపుణ్డ్రాఙ్కిత-మస్తకాః

'శైవాః' శివభక్తులు **'శివపరాయణాః'** శివునియందే ఆసక్తులై **'భస్మోద్ధూలిత-సర్వాఙ్గాః'** శరీరానికి భస్మము అలదుకున్న, **'త్రిపుణ్డ్రాఙ్కిత-మస్తకాః'** నుదుట త్రిపుండ్రములను ధరించినవారు **'తత్'** దాని **'ప్రాన్తదేశే'** పరిసరములలో **'సరితం'** నీటిని ఆశ్రయించి ఉంటారు.

శివభక్తులు శివునియందే ఆసక్తులై శరీరానికి భస్మము అలదుకున్న, నుదుట త్రిపుండ్రములను ధరించినవారు దాని పరిసరములలో నీటిని ఆశ్రయించి ఉంటారు.

रुद्राक्षमालाभरणाः शिवनामामृतोत्सुकाः ।
शिवैकदेवा विमलाः शिवाचाररताः सदा ॥ 12

రుద్రాక్షమాలాభరణాః శివనామామృతోత్సుకాః |

శివైకదేవా విమలాః శివాచారరతాః సదా || 12 ||

రుద్రాక్షమాలాభరణాః, శివనామామృతోత్సుకాః, శివైకదేవా, విమలాః, శివాచారరతాః, సదా

వారు **'సదా'** ఎల్లవేళలా **'రుద్రాక్షమాలాభరణాః'** రుద్రాక్షమాలలు ఆభరణములుగా ధరించినవారు, **'శివనామామృతోత్సుకాః'** శివనామం అనే అమృతముపై ఉత్సుకత కలిగినవారు **'శివైకదేవా'** శివుడే ఏకైక దేవుడు అనే భావము కలిగినవారు **'విమలాః'** నిర్మలులు **'శివాచారరతాః'** శివాచారములయందు ఆసక్తి కలిగినవారు.

వారు ఎల్లవేళలా రుద్రాక్షమాలలు ఆభరణములుగా ధరించినవారు, శివనామం అనే అమృతముపై ఉత్సుకత కలిగినవారు, శివుడే ఏకైక దేవుడు అనే భావము కలిగినవారు, నిర్మలులు, శివాచారములయందు ఆసక్తి కలిగినవారు.

शिवैकशरणाः शुद्धाश्च पञ्चाक्षरपरायणाः ।
निष्कल्मषा निरातङ्का निवसन्ति शिवार्चकाः ॥ 13

శివైకశరణాః శుద్ధాశ్చ పఞ్చాక్షరపరాయణాః |

నిష్కల్మషా నిరాతఙ్కా నివసన్తి శివార్చకాః || 13 ||

శివైకశరణాః, శుద్ధాః, చ, పఞ్చాక్షరపరాయణాః, నిష్కల్మషాః, నిరాతఙ్కాః, నివసన్తి, శివార్చకాః

'శివార్చకాః' శివుని అర్చించేవారు, **'శివైకశరణాః'** శివుడేశరణు అని తలచేవారు, **'శుద్ధాః'** శుద్ధులు, **'పఞ్చాక్షరపరాయణాః'** పఞ్చాక్షరపరాయణులు, **'నిష్కల్మషాః'** ఏ కల్మషములు లేనివారు, **'నిరాతఙ్కాః'** ఏ భయము బాధ లేని వారు **'నివసన్తి'** అక్కడ ఉంటారు.

శివుని అర్చించేవారు, శివుడే శరణు అని తలచేవారు, శుద్ధులు, పఞ్చాక్షరపరాయణులు, ఏ కల్మషములు లేనివారు, ఏ భయము బాధ లేని వారు అక్కడ ఉంటారు.

शिवाराधनसंसक्ताः शैवशास्त्रविशारदाः ।
पञ्चाग्निमध्ये सततं काशीमरणकाङ्क्षया ॥ 14

శివారాధనసంసక్తాః శైవశాస్త్రవిశారదాః |

పఞ్చాగ్నిమధ్యే సతతం కాశీమరణకాఙ్క్షయా || 14 ||

శివారాధన-సంసక్తాః శైవశాస్త్ర-విశారదాః పఞ్చాగ్నిమధ్యే సతతం కాశీ-మరణ-కాఙ్క్షయా

వారు **'కాశీ-మరణ-కాఙ్క్షయా'** కాశిలో మరణించాలి అనే కోరికతో **'శివారాధన-సంసక్తాః'** శివారాధనపట్ల ఆసక్తులై, **'శైవశాస్త్ర-విశారదాః'** శివశాస్త్రములలో ఉత్కృష్టులై, **'సతతం'** ఎల్లప్పుడూ **'పఞ్చాగ్నిమధ్యే'** పఞ్చాగ్నిమధ్యలో ఉంటూ తపస్సుని ఆచరిస్తారు.

వారు కాశిలో మరణించాలి అనే కోరికతో శివారాధనపట్ల ఆసక్తులై, శివశాస్త్రములలో ఉత్కృష్టులై, ఎల్లప్పుడూ పఞ్చాగ్నిమధ్యలో ఉంటూ తపస్సుని ఆచరిస్తారు.

तपः कुर्वन्ति सततमनन्ता विजितेन्द्रियाः ।
जीर्णपर्णाशनाः केचित्केचिदम्बुकणाशनाः ॥ 15

తపః కుర్వన్తి సతతమనన్తా విజితేన్ద్రియాః |

జీర్ణపర్ణాశనాః కేచిత్కేచిదమ్బుకణాశనాః || 15 ||

తపః, కుర్వన్తి, సతతం, అనన్తాః, విజితేన్ద్రియాః, జీర్ణపర్ణాశనాః, కేచిత్, కేచిత్, అమ్బుకణాశనాః

'అనన్తాః' లెక్కలేనంతమంది **'విజితేన్ద్రియాః'** ఇంద్రియాలని వశం చేసుకున్నవారు **'సతతం'** ఎల్లప్పుడూ **'తపః'** తపస్సు **'కుర్వన్తి'** చేస్తూ ఉంటారు. వారిలో **'కేచిత్'** కొంతమంది **'జీర్ణపర్ణాశనాః'** ఎండిపోయిన ఆకులని తినేవారు, **'కేచిత్'** కొంతమంది **'అమ్బుకణాశనాః'** జలబిందువులని మాత్రమే సేవించేవారు.

లెక్కలేనంతమంది ఇంద్రియాలని వశం చేసుకున్నవారు ఎల్లప్పుడూ తపస్సు చేస్తూ ఉంటారు. వారిలో కొంతమంది ఎండిపోయిన ఆకులని తినేవారు, కొంతమంది జలబిందువులని మాత్రమే సేవించేవారు.

केचिद्वाताशनाः केचिन्निराहाराः शिवप्रियाः ।
शुद्धान्तः करणाः शुद्धाः शिवतत्त्वैकचिन्तकाः ॥ 16

కేచిద్వాతాశనాః కేచిన్నిరాహారాః శివప్రియాః |

శుద్ధాన్తః కరణాః శుద్ధాః శివతత్త్వైకచిన్తకాః || 16 ||

కేచిత్, వాతాశనాః, కేచిత్, నిరాహారాః, శివప్రియాః, శుద్ధాన్తఃకరణాః, శుద్ధాః, శివతత్త్వైకచిన్తకాః

వారిలో **'కేచిత్'** కొందరు **'వాతాశనాః'** వాయుభక్షకులు **'కేచిత్'** కొందరు **'నిరాహారాః'** ఉపవసిస్తూ ఉన్నవారు. వారు **'శివప్రియాః'** శివునియందు ప్రీతికలిగినవారు **'శుద్ధాన్తఃకరణాః'** శుద్ధమైన అంతఃకరణం కలిగినవారు **'శుద్ధాః'** పవిత్రులు **'శివతత్త్వైకచిన్తకాః'** శివతత్త్వం ఒకటే చింతన చేసేవారు.

వారిలో కొందరు వాయుభక్షకులు కొందరు ఉపవసిస్తూ ఉన్నవారు. వారు శివునియందు ప్రీతికలిగినవారు శుద్ధమైన అంతఃకరణం కలిగినవారు పవిత్రులు శివతత్త్వం ఒకటే చింతన చేసేవారు.

तत्रैव विमले स्थाने दण्डपाणिरयं शुभे ।
पञ्चवत्सरको बालस्तपश्चक्रे दृढव्रतः ॥ 17

తత్రైవ విమలే స్థానే దణ్డపాణిరయం శుభే |

పఞ్చవత్సరకో బాలస్తపశ్చక్రే దృఢవ్రతః || 17 ||

తత్ర, ఏవ, విమలే, స్థానే, దణ్డపాణిః, అయం, శుభే, పఞ్చవత్సరకః, బాలః, తపః, చక్రే, దృఢవ్రతః

'తత్ర ఏవ' అక్కడే **'అయం'** ఈ **'దృఢవ్రతః'** దృఢసంకల్పం కలిగిన **'పఞ్చవత్సరకః'** ఐదుసంవత్సరముల **'బాలః'** బాలుడు **'విమలే'** నిర్మలమైన **'శుభే'** మంగళకరమైన **'స్థానే'** చోటులో **'తపః'** తపస్సు **'చక్రే'** ఆచరించెను.

అక్కడే నిర్మలమైన మంగళకరమైన చోటులో ఈ దృఢసంకల్పం కలిగిన ఐదుసంవత్సరముల బాలుడు తపస్సు ఆచరించెను.

पुरा हिमालये रम्ये नानाधातुविराजिते ।
तपस्तप्तमनेनैव महद्घोरतरं मुदा ॥ 18

పురా హిమాలయే రమ్యే నానాధాతువిరాజితే |
తపస్తప్తమనేనైవ మహద్ఘోరతరం ముదా || 18 ||

పురా, హిమాలయే, రమ్యే, నానాధాతువిరాజితే, తపః, తప్తం, అనేన, ఏవ, మహద్ఘోరతరం, ముదా

'పురా' పూర్వము **'అనేన ఏవ'** ఇతని చేతనే **'రమ్యే'** రమ్యమైన **'నానాధాతువిరాజితే'** వివిధలోహములతోప్రకాశిస్తున్న **'హిమాలయే'** హిమాలయపర్వతముమీద **'ముదా'** ఆనందముతో **'మహద్ఘోరతరం'** మహాతీవ్రమైన **'తపః'** తపస్సు **'తప్తం'** చేయబడినది.

పూర్వము ఇతని చేతనే రమ్యమైన వివిధలోహములతోప్రకాశిస్తున్న హిమాలయపర్వతముమీద ఆనందముతో మహాతీవ్రమైన తపస్సు చేయబడినది.

स कोटियुगपर्यन्तं पञ्चाग्न्यन्तरगः सदा ।
रुद्राध्यायजपासक्तः शिवलिङ्गैकपूजकः ॥ 19

స కోటియుగపర్యన్తం పఞ్చాగ్న్యన్తరగః సదా |
రుద్రాధ్యాయజపాసక్తః శివలిఙ్గైకపూజకః || 19 ||

సః, కోటియుగపర్యన్తం, పఞ్చాగ్ని, అన్తరగః, సదా, రుద్రాధ్యాయజపాసక్తః, శివలిఙ్గైకపూజకః

'సః' అతడు **'కోటియుగపర్యన్తం'** కోటియుగముల కాలం **'పఞ్చాగ్ని-అన్తరగః'** పంచ అగ్నుల మధ్య ఉంటూ **'సదా'** ఎల్లప్పుడూ **'రుద్రాధ్యాయజపాసక్తః'** రుద్రాధ్యాయము జపించడంలో ఆసక్తి కలిగి **'శివలిఙ్గైకపూజకః'** శివలింగాన్నే పూజిస్తూ ఉండేవాడు.

అతడు కోటియుగముల కాలం పాటు పంచ అగ్నుల మధ్య ఉంటూ ఎల్లప్పుడూ రుద్రాధ్యాయము జపించడంలో ఆసక్తి కలిగి శివలింగాన్నే పూజిస్తూ ఉండేవాడు.

निमीलिताक्षो नियतो निःसङ्गः शिवचिन्तकः ।
एकेनैवाङ्घ्रिणा स्थित्वा चक्रे घोरतरं तपः ॥ 20

నిమీలితాక్షో నియతో నిఃసఙ్గః శివచిన్తకః |
ఏకేనైవాఙ్ఘ్రిణా స్థిత్వా చక్రే ఘోరతరం తపః || 20 ||

నిమీలితాక్షః, నియతః, నిఃసఙ్గః, శివచిన్తకః, ఏకేన, ఏవ, అఙ్ఘ్రిణా, స్థిత్వా, చక్రే, ఘోరతరం, తపః

'నియతః' ఎల్లవేళలా **'ఏకేన ఏవ అఙ్ఘ్రిణా'** ఒక్క కాలి మీద **'స్థిత్వా'** నిలబడి **'నిమీలితాక్షః'** అరమోడ్చిన కళ్ళతో **'నిఃసఙ్గః'** నిస్సంగుడై **'శివచిన్తకః'** శివునిధ్యానిస్తూ **'ఘోరతరం'** ఘోరమైన **'తపః'** తపస్సు **'చక్రే'** చేసెను.

ఎల్లవేళలా ఒక్క కాలి మీద నిలబడి అరమోడ్చిన కళ్ళతో నిస్సంగుడై శివునిధ్యానిస్తూ ఘోరమైన తపస్సుని చేసెను.

सर्वोत्तमं वेदवेद्यं सर्वाधारं जगत्प्रभुम् ।
ध्यायन्नेव महादेवं गौरीरमणमव्ययम् ॥ 21

సర్వోత్తమం వేదవేద్యం సర్వాధారం జగత్ప్రభుమ్ |
ధ్యాయన్నేవ మహాదేవం గౌరీరమణమవ్యయమ్ || 21 ||

సర్వోత్తమం, వేదవేద్యం, సర్వాధారం, జగత్ప్రభుమ్, ధ్యాయన్, ఏవ, మహాదేవం, గౌరీరమణం, అవ్యయమ్

'సర్వోత్తమం' సర్వోత్తముడు **'వేదవేద్యం'** వేదవేద్యుడు **'సర్వాధారం'** అన్నిటికీ ఆధారమైనవాడు, **'జగత్ప్రభుమ్'** జగత్తుకి ప్రభువు **'అవ్యయమ్'** అవ్యయుడు **'మహాదేవం'** మహాదేవుడు అయిన **'గౌరీరమణం ఏవ'** గౌరీరమణుని మాత్రమే **'ధ్యాయన్'** ధ్యానిస్తూ ఉన్నాడు.

సర్వోత్తముడు, వేదవేద్యుడు, అన్నిటికీ ఆధారమైనవాడు, జగత్తుకి ప్రభువు, అవ్యయుడు, మహాదేవుడు అయిన గౌరీరమణుని మాత్రమే ధ్యానిస్తూ ఉన్నాడు.

तद्घोरतपसा भाता भूताः सर्वे दिवानिशम् ।
नत्वा कृताञ्जलिपुटास्तिष्ठन्तिनतकन्धराः । 22

తద్ఘోరతపసా భీతా భూతాః సర్వే దివానిశమ్ |
నత్వా కృతాఞ్జలిపుటాస్తిష్ఠన్తినతకంధరాః || 22 ||

తత్, ఘోరతపసా, భీతాః, భూతాః, సర్వే, దివానిశమ్, నత్వా, కృతాఞ్జలిపుటాః, తిష్ఠన్తి, నతకంధరాః

'దివానిశమ్' పగలు రాత్రి చేస్తున్న **'తత్'** ఆ **'ఘోరతపసా'** ఘోరతపస్సుచేత **'సర్వే'** అన్ని **'భూతాః'** జీవములు **'భీతాః'** భీతిల్లి **'నతకంధరాః'** తలలువంచి **'కృతాఞ్జలిపుటాః'** చేతులు జోడించి **'నత్వా'** నమస్కరిస్తూ **'తిష్ఠన్తి'** ఉండిపోయాయి.

పగలు రాత్రి చేస్తున్న ఆ ఘోరతపస్సుచేత అన్ని జీవములు భీతిల్లి తలలువంచి చేతులు జోడించి నమస్కరిస్తూ ఉండిపోయాయి.

लिङ्गपूजारतं दृष्ट्वा तरवः पुष्पसङ्कुलाः ।
कम्पितास्तरवः सर्वे स्वतएव नमन्ति ते ॥ 23

లిఙ్గపూజారతం దృష్ట్వా తరవః పుష్పసఙ్కులాః |
కమ్పితాస్తరవః సర్వే స్వత ఏవ నమన్తి తే || 23 ||

లిఙ్గపూజారతం, దృష్ట్వా, తరవః, పుష్పసఙ్కులాః, కమ్పితాః, తరవః, సర్వే, స్వత, ఏవ, నమన్తి, తే

'**పుష్పసఙ్కులాః**' పుష్పములగుత్తులతో ఉన్న '**తరవః**' చెట్లు '**లిఙ్గపూజారతం**' లింగపూజపై ఆసక్తి కలిగిన అతనిని '**దృష్ట్వా**' చూసి '**కమ్పితాః**' వణికినట్టు అయినవి. '**తే**' ఆ (అవి) '**తరవః**' చెట్లు '**సర్వే**' అన్నీ '**స్వత ఏవ**' వాటంత అవే '**నమన్తి**' నమస్కరిస్తున్నవి.

పుష్పములగుత్తులతో ఉన్న చెట్లు లింగపూజపై ఆసక్తి కలిగిన అతనిని చూసి వణికినట్టు అయినవి. ఆ (అవి) చెట్లు అన్నీ వాటంత అవే నమస్కరిస్తున్నవి.

प्रज्वलन्त्यग्नयो नित्यं स्वतः कमललोचने ।
तपः प्रभावभीतास्ते ज्वलिता इव सर्वदा ॥ 24

ప్రజ్వలన్త్యగ్నయో నిత్యం స్వతః కమలలోచనే |
తపః ప్రభావభీతాస్తే జ్వలితా ఏవ సర్వదా || 24 ||

ప్రజ్వలంతి, అగ్నయః, నిత్యం, స్వతః, కమలలోచనే, తపః, ప్రభావభీతాః, తే, జ్వలితా, ఏవ, సర్వదా

'**కమలలోచనే**' ఓ! కమలలోచనా! కమలములవంటి కన్నులు కలదానా! '**అగ్నయః**' అగ్నులు '**నిత్యం**' ఎల్లప్పుడూ '**స్వతః**' వాటంతటు అవే '**ప్రజ్వలంతి**' బాగా జ్వలించేవి. '**తే**' ఆ అగ్నులు '**తపః**' అతని తపస్సు యొక్క '**ప్రభావభీతాః**' ప్రభావానికి భయపడి '**సర్వదా ఏవ**' ఎల్లవేళలా కూడా '**జ్వలితాః**' జ్వలిస్తునే ఉన్నాయి.

ఓ! కమలలోచనా! కమలములవంటి కన్నులు కలదానా! ఎల్లప్పుడూ అగ్నులు వాటంతటు అవే బాగా జ్వలించేవి. అతని తపస్సు యొక్క ప్రభావానికి భయపడి ఆ అగ్నులు ఎల్లవేళలా జ్వలిస్తునే ఉన్నాయి.

एवं बहुविधं घोरं तपः कृत्वा स्थितं मुदा ।
लिङ्गार्चन रतेनेत्थं बालकेनैव तेन हि ॥ 25

ఏవం బహువిధం ఘోరం తపః కృత్వా స్థితం ముదా |
లిఙ్గార్చన రతేనేత్థం బాలకేనైవ తేన హి || 25 ||

ఏవం, బహువిధం, ఘోరం, తపః, కృత్వా, స్థితం, ముదా, లిఙ్గార్చన-రతేన, ఇత్థం, బాలకేన, ఏవ, తేన, హి

'**ఏవం**' ఇలా '**లిఙ్గార్చనరతేన ఏవం**' లిఙ్గార్చనపైనే ప్రీతి కలిగినందువలన '**ఇత్థం**' ఈ విధమైన '**బాలకేన**' బాలునిచేత '**బహువిధం**' బహువిధములగా '**ఘోరం**' ఘోరమైన '**తపః**' తపస్సు '**కృత్వా**' చేయబడి '**తేన**' తనచేత '**హి**' నిశ్చయమైన '**ముదా**' సంతోషము '**స్థితం**' ఉంచబడినది .

ఇలా లిఙ్గార్చనపైనే ప్రీతి కలిగినందువలన ఈ విధమైన బాలునిచేత బహువిధములగా ఘోరమైన తపస్సు చేయబడి తనచేత నిశ్చయమైన సంతోషము ఉంచబడినది.

ततः कदाचिन्नन्दीशमारुह्य वरवर्णिनि ।
मया गतं ततस्तेन मह्यं पूजा कृता शुभा ॥ 26

తతః కదాచిన్నన్దీశమారుహ్యా వరవర్ణిని |
మయా గతం తతస్తేన మహ్యం పూజా కృతా శుభా || 26 ||

తతః, కదాచిత్, నన్దీశం, ఆరుహ్య, వరవర్ణిని, మయా, గతం, తతః, తేన, మహ్యం, పూజా, కృతా, శుభా

'వరవర్ణిని' ఓ! వరవర్ణిని! **'తతః'** అందువలన **'కదాచిత్'** ఒకప్పుడు **'మయా'** నాచేత **'నన్దీశం'** నందీశ్వరుని మీద **'ఆరుహ్య'** ఎక్కి **'గతం'** వెళ్ళబడినది. **'తతః'** అటుపిమ్మట **'తేన'** తనచేత **'మహ్యం'** నాకు **'శుభా'** శుభమైన **'పూజా'** పూజ **'కృతా'** చేయబడినది.

ఓ! వరవర్ణిని! అందువలన ఒకప్పుడు నాచేత నందీశ్వరుని మీద ఎక్కి వెళ్ళబడినది. అటుపిమ్మట తనచేత నాకు శుభమైన పూజ చేయబడినది.

बहुधाचकृतं स्तोत्रं कृताश्च नतयो मुदा ।
वरोऽपि याचितस्तेन शिवे भक्तिर्दृढास्त्विति ॥ 27

బహుధాచకృతం స్తోత్రం కృతాశ్చ నతయో ముదా |
వరోఽపి యాచితస్తేన శివే భక్తిర్దృఢాస్త్వితి || 27 ||

బహుధా, చ, కృతం, స్తోత్రం, కృతాః, చ, నతయః, ముదా, వరః, అపి, యాచితః, తేన, శివే, భక్తిః, దృఢా, అస్తు, ఇతి

'తేన' అతని చేత **'బహుధా'** బహువిధములుగా **'ముదా'** సంతోషముగా **'స్తోత్రం'** స్తోత్రము **'కృతం'** చేయబడినది, **'చ'** మరియు **'నతయః'** నమస్కారములు **'కృతాః'** చేయబడినవి. **'శివే'** శివునియందు **'దృఢా'** దృఢమైన **'భక్తిః'** భక్తి **'అస్తు'** ఉండాలి **'ఇతి'** అని **'వరః'** వరము **'అపి'** కూడా **'తేన'** అతని చేత **'యాచితః'** అడగబడినది.

అతని చేత బహువిధములుగా సంతోషముగా స్తోత్రము చేయబడినది, మరియు నమస్కారములు చేయబడినవి. శివునియందు దృఢమైన భక్తి ఉండాలి అని వరము కూడా అతని చేత అడగబడినది.

दत्तो वरो मया तस्मै सततं सादरं पुनः ।
तपश्चकार विमलो मौनव्रतपरायणः ॥ 28

దత్తో వరో మయా తస్మై సతతం సాదరం పునః |
తపశ్చకార విమలో మౌనవ్రతపరాయణః || 28 ||

దత్తః, వరః, మయా, తస్మై, సతతం, సాదరం, పునః, తపః, చకార, విమలః, మౌనవ్రతపరాయణః

'మయా' నాచేత **'సాదరం'** ఆదరముగా **'తస్మై'** అతనికి **'వరః'** వరము **'దత్తః'** ఇవ్వబడినది. **'విమలః'** నిర్మలుడైన **'మౌనవ్రతపరాయణః'** మౌనవ్రతపరాయణుడు అయిన అతను **'పునః'** మళ్ళీ **'సతతం'** నిరంతరం **'తపః'** తపస్సు **'చకార'** చేసెను.

నాచేత ఆదరముగా అతనికి వరము ఇవ్వబడినది. నిర్మలుడైన మౌనవ్రతపరాయణుడు అయిన అతను మళ్ళీ నిరంతరం తపస్సు చేసెను.

बहुकालं तपस्तप्तं तपः परमपि प्रिये ।
ततः पुनर्मया तत्र गतं तेनार्चितं प्रिये ॥ 29

బహుకాలం తపస్తప్తం తపః పరమపి ప్రియే |

తతః పునర్మయా తత్ర గతం తేనార్చితం ప్రియే || 29 ||

బహుకాలం, తపః, తప్తం, తపః, పరం, అపి, ప్రియే, తతః, పునః, మయా, తత్ర, గతం, తేన, అర్చితం, ప్రియే

'ప్రియే' ఓ! ప్రియమైనదానా! **'పరం'** ఉత్కృష్టమైన **'తపః'** తపస్సు **'అపి'** మరియు **'బహుకాలం'** చాలా కాలం **'తపః తప్తం'** తపస్సు చేయబడినది. **'తతః'** అందుకు **'పునః'** మళ్ళీ **'మయా'** నాచేత **'తత్ర'** అక్కడికి **'గతం'** వెళ్ళ బడినది. **'తేన'** అతని చేత **'అర్చితం'** అర్చింపబడ్డాను.

ఓ! ప్రియమైనదానా! ఉత్కృష్టమైన తపస్సు మరియు చాలా కాలం తపస్సు చేయబడినది. అందుకు మళ్ళీ నాచేత అక్కడికి వెళ్ళ బడినది. అతని చేత అర్చింపబడ్డాను.

तदा मया स पृष्टोऽभूत्तपस्वी विजितेन्द्रियः ।
शिवैकशरणः शुद्धः पञ्चाक्षरपरायणः ॥ 30

తదా మయా స పృష్టోఽభూత్తపస్వీ విజితేన్ద్రియః |
శివైకశరణః శుద్ధః పఞ్చాక్షరపరాయణః || 30 ||

తదా, మయా, సః, పృష్టః, అభూత్, తపస్వీ, విజితేన్ద్రియః, శివైకశరణః, శుద్ధః, పఞ్చాక్షరపరాయణః

'తదా' అప్పుడు **'తపస్వీ'** తపస్వీ, **'విజితేన్ద్రియః'** జితేంద్రుడు **'శివైకశరణః'** శివుడే ఏకశరణ్యుడు అని భావించేవాడు, **'శుద్ధః'** శుద్ధుడు, **'పఞ్చాక్షరపరాయణః'** పఞ్చాక్షరపరాయణుడు అయిన **'సః'** అతడు **'మయా'** నాచేత **'పృష్టః అభూత్'** అడగబడ్డాడు.

అప్పుడు తపస్వీ, జితేంద్రుడు, శివుడే ఏకశరణ్యుడుఅని భావించేవాడు, శుద్ధుడు, పఞ్చాక్షరపరాయణుడు అయిన అతడు నాచేత అడగబడ్డాడు.

तपो घोरतरं नित्यं किमर्थं क्रियते त्वया ।
किं तवाभीप्सितं तद्धि दास्ये वृणु वरं परम ॥ 31

తపో ఘోరతరం నిత్యం కిమర్థం క్రియతే త్వయా |
కిం తవాభీప్సితం తద్ధి దాస్యే వృణు వరం పరమ్ || 31 ||

తపః, ఘోరతరం, నిత్యం, కిమర్థం, క్రియతే, త్వయా, కిం, తవ, అభీప్సితం, తద్, హి, దాస్యే, వృణు, వరం, పరమ్

'కిమర్థం' ఎందుకు **'ఘోరతరం'** ఘోరతరమైన **'తపః'** తపస్సు **'నిత్యం'** ఎల్లవేళలా **'త్వయా'** నీచేత **'క్రియతే'** చేయబడుతున్నది. **'తవ'** నీ యొక్క **'పరమ్'** పరమమైన **'అభీప్సితం'** ప్రియమైన **'వరం'** వరము **'కిం'** ఏమిటి ? **'వృణు'** కోరుకో. **'తద్ హి '** దానిని **'దాస్యే'** ఇస్తాను.

ఎందుకు ఘోరతరమైన తపస్సు ఎల్లవేళలా నీచేత చేయబడుతున్నది. నీయొక్క పరమమైన ప్రియమైన వరము ఏమిటి ? కోరుకో! దానిని ఇస్తాను.

इति पृष्टस्ततः सोऽपि वव्रे वरमनुत्तमम् ।
काशीप्राप्तिर्मम श्रीमन्नास्तीति प्रीतमानसः ॥ 32

ఇతి పృష్టస్తతః సోఽపి వవ్రే వరమనుత్తమమ్ |

కాశీప్రాప్తిర్మమ శ్రీమన్నాస్తీతి ప్రీతమానసః || 32 ||

ఇతి, పృష్టః, తతః, సః, అపి, వవ్రే, వరమనుత్తమమ్, కాశీప్రాప్తిః, మమ, శ్రీమన్, నాస్తి, ఇతి, ప్రీతమానసః

'ఇతి' అని **'పృష్టః'** అడగబడి **'తతః'** అప్పుడు **'సః'** అతను **'అపి'** కూడా **'కాశీప్రాప్తిః'** కాశీప్రాప్తి అనే **'శ్రీమన్'** శోభ **'ప్రీతమానసః'** సంతోషము మనస్సులో **'నాస్తి'** లేదు. అందుకు అది కావాలి **'ఇతి'** అనే **'వరమనుత్తమమ్'** ఉత్తమైన వరమును **'వవ్రే'** కోరుకున్నాడు.

అని అడగబడినప్పుడు, అతను కూడా కాశీప్రాప్తి అనే శోభ సంతోషము మనస్సులో లేదు. అది కావాలి అనే ఉత్తమైన వరమును కోరుకున్నాడు.

श्रुत्वा तदुक्तं बचनं विविच्य च पुनः पुनः ।
बरो दत्तोमया देवि तत्सन्तोषार्थमुत्तमम ॥ 33

శృత్వా తదుక్తం వచనం వివిచ్య చ పునః పునః |

వరో దత్తోమయా దేవి తత్సన్తోషార్థముత్తమమ్ || 33 ||

శృత్వా, తత్, ఉక్తం, వచనం, వివిచ్య, చ, పునః, పునః, వరః, దత్తః, మయా, దేవి, తత్, సన్తోషార్థం, ఉత్తమమ్

'దేవి' ఓ! దేవి! **'తత్ '** ఆ **'ఉక్తం'** చెప్పబడిన **'వచనం'** వచనము **'శృత్వా'** విని **'పునః పునః'** మళ్ళీ మళ్ళీ **'వివిచ్య'** అలోచించి **'చ'** మరియు **'తత్'** అతనిని **'సన్తోషార్థం'** తృప్తిపరచడానికి **'మయా'** నాచేత **'ఉత్తమమ్'** ఉత్తమైన **'వరః'** వరము **'దత్తః'** ఇవ్వబడినది.

ఓ! దేవి! ఆ చెప్పబడిన వచనము విని, మళ్ళీ మళ్ళీ అలోచించి, మరియు అతనిని తృప్తిపరచడానికి, నాచేత ఉత్తమైన వరము ఇవ్వబడినది.

इतो जन्म सहस्रान्ते काशी संप्राप्यते त्वया ।
एवमेव महद्घोरं करिष्यति(सि) तपो यदि ॥ 34

ఇతో జన్మ సహస్రాన్తే కాశీ సంప్రాప్యతే త్వయా |

ఏవమేవ మహద్ఘోరం కరిష్యతి తపో యది || 34 ||

ఇతః, జన్మ, సహస్రాన్తే, కాశీ, సంప్రాప్యతే, త్వయా, ఏవం, ఏవ, మహద్ఘోరం, కరిష్యతి, తపః, యది

'త్వయా' నీచేత **'ఏవం ఏవ'** ఇలాగే **'మహద్ఘోరం'** మహాఘోరమైన **'తపః'** తపస్సు **'యది'** మరి **'కరిష్యతి'** చేయబడితే, **'ఇతః'** ఇప్పటినుంచి **'జన్మ సహస్రాన్తే'** వేయి జన్మల తరవాత **'కాశీ సంప్రాప్యతే'** కాశీ ప్రాప్తిస్తుంది.

నీ చేత ఇలాగే మహాఘోరమైన తపస్సు ఇప్పటినుంచి మరి వేయి జన్మల చేయబడితే, తరవాత కాశీ ప్రాప్తిస్తుంది.

ततः काश्यां स्वधर्मेण स्थित्वा नियतमानसः ।
तत्र घोरतरं भूयः करिष्यति(सि) तपोऽनघ ॥ 35

తతః కాశ్యాం స్వధర్మేణ స్థిత్వా నియతమానసః |
తత్ర ఘోరతరం భూయః కరిష్యతి తపోఽనఘ || 35 ||

తతః, కాశ్యాం, స్వధర్మేణ, స్థిత్వా, నియతమానసః, తత్ర, ఘోరతరం, భూయః, కరిష్యసి, తపః, అనఘ

'అనఘ' ఓ! అనఘ! పాపరహితుడా! **'నియతమానసః'** మనస్సుని లొంగదీసుకున్నవారై **'తతః'** అటుపిమ్మట **'స్వధర్మేణ'** స్వధర్మముతో **'కాశ్యాం'** కాశిలో **'స్థిత్వా'** ఉండి **'తత్ర'** అక్కడ **'భూయః'** మరల **'ఘోరతరం'** ఘోరమైన **'తపః'** తపస్సు **'కరిష్యసి'** చేస్తావు.

ఓ! అనఘ! పాపరహితుడా! మనస్సుని లొంగదీసుకున్నవారై అటుపిమ్మట స్వధర్మముతో కాశిలో ఉండి అక్కడ మరల ఘోరమైన తపస్సు చేస్తావు.

इति दत्तो वरस्तस्मै तदनु प्रतिजन्मनि ।
जातिस्मरं(:) तपो घोरं भूयो भूयश्चकार सः ॥ 36

ఇతి దత్తో వరస్తస్మై తదను ప్రతిజన్మని |
జాతిస్మరం తపో ఘోరం భూయో భూయశ్చకార సః || 36 ||

ఇతి, దత్తః, వరః, తస్మై, తదను, ప్రతిజన్మని, జాతిస్మరం, తపః, ఘోరం, భూయః, భూయః, చకార, సః

'తదను' అటుపిమ్మట **'తస్మై'** అతనికి **'జాతిస్మరం'** పూర్వజన్మస్మృతి **'ఇతి'** అనే **'వరః'** వరము **'దత్తః'** ఇవ్వబడినది. దానితో **'సః'** అతడు **'ప్రతిజన్మని'** ప్రతిజన్మలో **'భూయః భూయః'** మరల మరలా **'ఘోరం'** ఘోరమైన **'తపః'** తపస్సు **'చకార'** చేసెను.

అటుపిమ్మట అతనికి పూర్వజన్మస్మృతి అనే వరము ఇవ్వబడినది. దానితో అతడు ప్రతిజన్మలో మరల మరలా ఘోరమైన తపస్సు చేసెను.

ततः काशीमां प्राप्य तपश्चक्रे स बालकः ।
विघ्नैः संविघ्नितोऽप्यत्र भक्त्या भृशमनुत्तमम ॥ 37

తతః <u>కాశీమాం</u> (???) ప్రాప్య తపశ్చక్రే స బాలకః |
విఘ్నైః సంవిఘ్నితోఽప్యత్ర భక్త్యా భృశమనుత్తమమ్ || 37 ||

తతః, కాశీమాం(???) కాశీమిమాం(ఇమాం కాశీం), ప్రాప్య, తపః, చక్రే, సః, బాలకః, విఘ్నైః, సంవిఘ్నితః, అపి, అత్ర, భక్త్యా, భృశం, అనుత్తమమ్

'తతః' తరవాత **'సః'** ఆ **'బాలకః'** బాలుడు **'కాశీమాం'** ఈ కాశిని **'ప్రాప్య'** పొంది **'విఘ్నైః'** విఘ్నములు **'సంవిఘ్నితః అపి'** బాధించినప్పటికీ **'అత్ర'** ఇక్కడ (కాశిలో) **'అనుత్తమమ్'** సాటిలేని **'భృశం'** మిక్కిలి **'తపః'** తపస్సుని **'చక్రే'** ఆచరించెను.

తరవాత ఆ బాలుడు ఈ కాశిని పొంది విఘ్నములు బాధించినప్పటికీ ఇక్కడ (కాశిలో) సాటిలేని మిక్కిలి తపస్సుని ఆచరించెను.

तेनैव लज्जिता: सर्वे मुनयो ब्रह्मवादिन: ।
आश्चर्यं मुनयश्चक्रुर्दृष्ट्वा बालकमुत्तमम ।। 38

తేనైవ లజ్జితాః సర్వే మునయో బ్రహ్మవాదినః |

ఆశ్చర్యం మునయశ్చక్రుర్దృష్ట్వా బాలకముత్తమమ్ || 38 ||

తేన, ఏవ, లజ్జితాః, సర్వే, మునయః, బ్రహ్మవాదినః, ఆశ్చర్యం, మునయః, చక్రుః, దృష్ట్వా, బాలకం, ఉత్తమమ్

'మునయః' మునులు **'ఉత్తమమ్'** ఉత్తమమైన **'బాలకం'** బాలుణ్ణి **'దృష్ట్వా'** చూసి **'ఆశ్చర్యం'** ఆశ్చర్యాన్ని **'చక్రుః'** చేసారు/పొందారు/పడ్డారు. **'మునయః'** మునులు **'బ్రహ్మవాదినః'** బ్రహ్మవాదినులు **'సర్వే'** అందరూ **'తేన ఏవ'** అతని వలననే **'లజ్జితాః'** సిగ్గుపడ్డారు.

మునులు ఉత్తమమైన బాలుణ్ణి చూసి ఆశ్చర్యాన్ని పొందారు. అసలు మునులు బ్రహ్మవాదినులు అందరూ అతని వలననే సిగ్గుపడ్డారు.

दृढव्रतं शिवरतं निमीलितविलोचनम ।
तं दृष्ट्वा मुनय: सर्वे प्रणमन्ति पुन: पुन: ।। 39

దృఢవ్రతం శివరతం నిమీలితవిలోచనమ్ |

తం దృష్ట్వా మునయః సర్వే ప్రణమన్తి పునః పునః || 39 ||

దృఢవ్రతం, శివరతం, నిమిలితవిలోచనమ్, తం, దృష్ట్వా, మునయః, సర్వే, ప్రణమన్తి, పునః, పునః

'నిమిలితవిలోచనమ్' అరమోడ్చిన కళ్లతోనున్న **'దృఢవ్రతం'** దృఢసంకల్పం కలిగిన **'శివరతం'** శివునియందు ప్రీతి కలిగిన **'తం'** అతణ్ణి **'దృష్ట్వా'** చూసి **'మునయః'** మునులు **'సర్వే'** అందరూ **'పునః పునః'** మళ్ళీ మళ్ళీ **'ప్రణమన్తి'** నమస్కరించారు.

అరమోడ్చిన కళ్లతోనున్న, దృఢసంకల్పం కలిగిన, శివునియందు ప్రీతి కలిగిన అతణ్ణి చూసి, మునులు అందరూ మళ్ళీ మళ్ళీ నమస్కరించారు.

अस्थिमात्रावशिष्टाङ्गं लिङ्गाभ्यर्चनतत्परम ।
दृष्ट्वैव भूता: सर्वेऽपि नमन्त्यनुदिनं मुहु: ।। 40

అస్థిమాత్రావశిష్టాఙ్గం లిఙ్గాభ్యర్చనతత్పరమ్ |

దృష్ట్వైవ భూతాః సర్వేఽపి నమంత్యనుదినం ముహుః || 40 ||

అస్థిమాత్ర, అవశిష్టాఙ్గం, లిఙ్గాభ్యర్చనతత్పరమ్, దృష్ట్వా, ఏవ, భూతాః, సర్వే, అపి, నమంతి, అనుదినం, ముహుః

'అస్థిమాత్ర అవశిష్టాఙ్గం' ఎముకలు మాత్రమే మిగిలిన శరీరముతో ఉన్న **'లిఙ్గాభ్యర్చనతత్పరమ్'** లిఙ్గాభ్యర్చనతత్పరుణ్ణి **'దృష్ట్వా ఏవ'** చూస్తూనే **'సర్వే'** అన్ని **'భూతాః'** జీవులు **'అనుదినం'** ప్రతిరోజు **'అపి'** కూడా **'ముహుః'** మళ్ళీ **'నమంతి'** నమస్కరించాయి.

ఎముకలు మాత్రమే మిగిలిన శరీరములతో ఉన్న, లిఙ్గాభ్యర్చనతత్పరుణ్ణి చూస్తూనే అన్ని జీవులు ప్రతిరోజు కూడా మళ్ళీ నమస్కరించాయి.

कृताञ्जलिपुटा देवा निवसन्ति प्रणम्यतम ।
सिद्धगन्धर्व यक्षाद्याः पूजयन्ति मुहुर्मुहुः ॥ 41

కృతాఞ్జలిపుటా దేవా నివసన్తి ప్రణమ్యతమ్ |
సిద్ధగర్ధర్వ యక్షాద్యాః పూజయన్తి ముహుర్ముహుః || 41 ||

కృతాఞ్జలిపుటాః, దేవాః, నివసన్తి, ప్రణమ్యతమ్, సిద్ధగర్ధర్వయక్షాద్యాః, పూజయన్తి, ముహుః ముహుః

'దేవాః' దేవతలు **'సిద్ధగర్ధర్వయక్షాద్యాః'** సిద్ధులు గంధర్వులు యక్షులు మొదలైన వారు **'కృతాఞ్జలిపుటాః'** చేతులు జోడించుకుని అతణ్ణి **'ముహుః ముహుః'** మాటిమాటికీ **'పూజయన్తి'** పూజిస్తున్నారు **'ప్రణమ్యతమ్'** నమస్కరిస్తున్న వానిని గూర్చి(అతని వద్ద) పూజిస్తూ **'నివసన్తి'** నివసిస్తున్నారు.

దేవతలు, సిద్ధులు, గంధర్వులు, యక్షులు మొదలైన వారు మాటిమాటికీ పూజిస్తున్నారు చేతులు జోడించుకుని అతణ్ణి మాటిమాటికీ పూజిస్తున్నారు నమస్కరిస్తున్న వానిని గూర్చి(అతని వద్ద) పూజిస్తూ నివసిస్తున్నారు.

विघ्नाननेकान् संहृत्य लिङ्गपूजनतत्परः ।
तपस्तीव्रतरं चक्रे हरिकेश वने शुभे । 42

విఘ్ననేకాన్ సంహృత్య లిఙ్గపూజనతత్పరః |
తపస్తీవ్రతరం చక్రే హరికేశ వనే శుభే || 42 ||

విఘ్నాన్, అనేకాన్, సంహృత్య, లిఙ్గపూజనతత్పరః, తపః, తీవ్రతరం, చక్రే, హరికేశ, వనే, శుభే

'లిఙ్గపూజనతత్పరః' లింగపూజయే పరమముగా భావించిన అతడు **'శుభే'** శుభంకరమైన **'హరికేశ వనే'** హరికేశ వనములో **'అనేకాన్ విఘ్నాన్'** బహు విఘ్నములను **'సంహృత్య'** నిగ్రహించుకుని **'తీవ్రతరం'** తీవ్రమైన **'తపః'** తపస్సు **'చక్రే'** ఆచరించెను.

లింగపూజయే పరమముగా భావించిన అతడు శుభంకరమైన హరికేశ వనములో బహు విఘ్నములను నిగ్రహించుకుని తీవ్రమైన తపస్సు ఆచరించెను.

एवं निवसतस्तस्य पुनः प्रीत्या गतं मया ।
ततः समागतं दृष्ट्वा मामस्तौषी स तु बालकः ॥ 43

ఏవం నివసతస్తస్య పునః ప్రీత్యా గతం మయా |
తతః సమాగతం దృష్ట్వా మామస్తౌషీ స తు బాలకః || 43 ||

ఏవం, నివసతః, తస్య, పునః, ప్రీత్యా, గతం, మయా, తతః, సమాగతం, దృష్ట్వా, మాం, అస్తౌషి, సః, తు, బాలకః

'ఏవం' ఇలా **'నివసతః'** ఉంటున్న **'తస్య'** అతని దగ్గరకి **'మయా'** నాచేత **'ప్రీత్యా'** ప్రేమతో **'పునః'** మళ్ళీ **'గతం'** వెళ్ళబడినది. **'సః'** ఆ **'బాలకః తు'** బాలకుడైతే **'తతః'** అప్పుడు **'సమాగతం'** వచ్చిన **'మాం'** నన్ను **'దృష్ట్వా'** చూసి **'అస్తౌషీ'** స్తుతించాడు.

ఇలా ఉంటున్న అతని దగ్గరకి నాచేత ప్రేమతో మళ్ళీ వెళ్ళబడినది. ఆ బాలకుడైతే అక్కడ వచ్చిన నన్ను చూసి నిజంగా స్తుతించాడు.

दण्डपाणिरुवाच -

विश्वेश प्रथ(मथा)मा धीश वृषभाधीश वाहन ।
वेदवेद्य जगन्नाथ नमस्ते रुद्रमन्यवे ।। 44

దణ్డపాణిరువాచ -

విశ్వేశ ప్రథమా ధీశ వృషభాధీశ వాహన |
వేదవేద్య జగన్నాథ నమస్తే రుద్రమన్యవే || 44 ||

దణ్డపాణిః ఉవాచ – విశ్వేశ, ప్రథమాధీశ, వృషభాధీశవాహన, వేదవేద్య, జగన్నాథ, నమస్తే, రుద్రమన్యవే

'దణ్డపాణిః ఉవాచ' దణ్డపాణి అంటున్నాడు - **'విశ్వేశ'** హే! విశ్వేశ! **'ప్రథమాధీశ '** హే! ప్రథమగణాలకి ఈశ్వరుడా! **'వృషభాధీశ వాహన'** వృషభములకి అధిపతిని వాహనముగా కలిగినవాడా! **'వేదవేద్య'** వేదము చేత తెలుసుకోగలిగేవాడా **'జగన్నాథ'** ఓ! జగన్నాథ ! **'రుద్రమన్యవే'** రుద్రునియొక్క కోపానికి **'నమస్తే'** నమస్కారము.

దణ్డపాణి అంటున్నాడు - హే! విశ్వేశ! హే! ప్రథమగణాలకి ఈశ్వరుడా! వృషభములకి అధిపతిని వాహనముగా కలిగినవాడా! వేదము చేత తెలుసుకోగలిగేవాడా ఓ! జగన్నాథ ! రుద్రుని యొక్క కోపానికి నమస్కారము.

कालकूटहर श्रीमन् कालकाल कृपानिधे ।
श्रीनीलकण्ठ कामारे उतोतइषवे नमः ।। 45

కాలకూటహర శ్రీమన్ కాలకాల కృపానిధే |
శ్రీనీలకణ్ఠ కామారే ఉతోత ఇషవే నమః || 45 ||

కాలకూటహర, శ్రీమన్, కాలకాల, కృపానిధే, శ్రీనీలకణ్ఠ, కామారే, ఉతోత, ఇషవే, నమః

'కాలకూటహర శ్రీమన్ కాలకాల కృపానిధే శ్రీనీలకణ్ఠ కామారే' కాలకూటాని నశింపచేసేవాడా! శ్రీమన్! కాలకాల! కృపానిధే! శ్రీనీలకణ్ఠ! కామారే! **'ఉతోత'** ఇంక **'ఇషవే'** నీ బాణములకు **'నమః'** నమస్కారము

కాలకూటాన్ని నశింపచేసేవాడా! శ్రీమన్! కాలకాల! కృపానిధే! శ్రీనీలకణ్ఠ! కామారే! ఇంక నీ బాణములకు నమస్కారము.

त्रिशूलपाणिन् सर्वात्मन् दीनबन्धो दिगम्बर ।
सर्वाधार सुराधीश नमस्ते अस्तु धन्वने ।। 46

త్రిశూలపాణిన్ సర్వాత్మన్ దీనబన్ధో దిగమ్బర |

సర్వాధార సురాధీశ నమస్తే అస్తు ధన్వనే || 46 ||

త్రిశూలపాణిన్, సర్వాత్మన్, దీనబన్ధో, దిగమ్బర, సర్వాధార, సురాధీశ, నమస్తే, అస్తు, ధన్వనే

హే! త్రిశూలపాణిన్! హే! సర్వాత్మన్! హే! దీనబన్ధో! హే!దిగమ్బర! హే! సర్వాధార! హే! సురాధీశ! **'ధన్వనే'** నీ ధనస్సుకి **'నమస్తే అస్తు'** నమస్కారము ఉండుగాక.

హే! త్రిశూలపాణిన్! హే! సర్వాత్మన్! హే! దీనబన్ధో! హే! దిగమ్బర! హే! సర్వాధార! హే! సురాధీశ! నీ ధనస్సుకి నమస్కారము ఉండుగాక.

पिनाकपाणे देवेश सर्वदेवोत्तम प्रभो ।
अनादिनिधनानन्त बाहुभ्यामुतते नमः ॥ 47

పినాకపాణే దేవేశ సర్వదేవోత్తమ ప్రభో |

అనాదినిధనానన్త బాహుభ్యాముతతే నమః || 47 ||

పినాకపాణే, దేవేశ, సర్వదేవోత్తమ, ప్రభో, అనాదినిధన, అనన్త, బాహుభ్యాం, ఉత, తే, నమః

పినాకపాణే! దేవేశ! సర్వదేవోత్తమ! ప్రభో! అనాదినిధన! అనన్త! **'తే'** నీ **'బాహుభ్యాం'** బాహువులకి **'ఉత'** ఇంక **'నమః'** నమస్కారం

పినాకపాణే! దేవేశ! సర్వదేవోత్తమ! ప్రభో! అనాదినిధన! అనన్త! ఇంక నీ బాహువులకి నమస్కారం

निरञ्जन निराधार निरवद्य निरामय ।
निष्कलङ्क निरातङ्क नमः सोमाय ते सदा ॥ 48

నిరఞ్జన నిరాధార నిరవద్య నిరామయ |

నిష్కలఙ్క నిరాతఙ్క నమః సోమాయ తే సదా || 48 ||

నిరఞ్జన, నిరాధార, నిరవద్య, నిరామయ, నిష్కలఙ్క, నిరాతఙ్క, నమః, సోమాయ, తే, సదా

'నిరఞ్జన' వాంఛలు లేనివాడా! **'నిరాధార'** ఆధారం అవసరములేని వాడా! **'నిరవద్య'** దోషములేని వాడా! **'నిరామయ'** రోగరహితుడా! **'నిష్కలఙ్క'** కళంకములేనివాడా! **'నిరాతఙ్క'** నొప్పి బాధా లేనివాడా! **'సోమాయ'** సోముడికి **'సదా'** ఎల్లవేళలా **'తే'** నీకు **'నమః'** నమస్కారము.

వాంఛలు లేనివాడా! ఆధారం అవసరములేని వాడా! దోషములేని వాడా! రోగరహితుడా! కళంకములేనివాడా! నొప్పి బాధా లేనివాడా! సోముడికి ఎల్లవేళలా నీకు నమస్కారము.

वेदान्त वेद्य त्रिदशैकबन्धो
त्रिकाग्निकाल त्रिपुरान्तकेश ।
अनन्तकल्याणगुणार्णवाद्य
रुद्राय देवाय नमोऽस्तु तुभ्यम् ॥ 49

వేదాన్త వేద్య త్రిదశైకబన్ధో

త్రికాగ్నికాల త్రిపురాన్తకేశ |

అనన్తకల్యాణగుణార్ణవాద్య

రుద్రాయ దేవాయ నమోఽస్తు తుభ్యం || 49 ||

వేదాన్తవేద్య, త్రిదశైకబన్ధో, త్రికాగ్నికాల, త్రిపురాన్తక, ఈశ, అనన్తకల్యాణగుణార్ణవ, ఆద్య, రుద్రాయ, దేవాయ, నమః, అస్తు, తుభ్యం

'వేదాన్తవేద్య' ఉపనిషత్తుల ద్వారానే తెలియబడేవాడా! **'త్రిదశైకబన్ధో'** దేవతల ఏకైకబంధువా! **'త్రికాగ్నికాల'** మూడు అగ్నులగా కాలముగా వ్యక్తబడేవాడా! **'త్రిపురాన్తక'** త్రిపురాలని అంతం చేసినవాడా **'ఈశ'** ఓ! ఈశా! **'అనన్తకల్యాణగుణార్ణవ'** అనంతమైన కల్యాణగుణముల యొక్క సముద్రమువంటివాడా! **'ఆద్య'** ఆద్యుడా! ఇలాంటి **'రుద్రాయ'** రుద్రునికి **'దేవాయ'** దేవునకి **'తుభ్యం'** అయిన నీకు **'నమః అస్తు తుభ్యం'** నమస్కారము.

ఉపనిషత్తుల ద్వారానే తెలియబడేవాడా! దేవతల ఏకైకబంధువా! మూడు అగ్నులగా కాలముగా వ్యక్తబడేవాడా! త్రిపురాలని అంతం చేసినవాడా ఓ! ఈశా! అనంతమైన కల్యాణగుణముల యొక్క సముద్రమువంటివాడా! ఆద్యుడా! ఇలాంటి రుద్రునికి దేవునకి అయిన నీకు నమస్కారము.


अणोरणीयान् महतोमहीयान्
त्वमेव मान्यो जगदेकहेतो ।
विश्वाधिकाशास्य परात्परेश
ताम्राय देवाय नमो नमस्ते ॥ 50

అణోరణీయాన్ మహతోమహీయాన్

త్వమేవ మాన్యో జగదేకహేతో |

విశ్వాధికాశాస్య పరాత్పరేశ

తామ్రాయ దేవాయ నమో నమస్తే || 50 ||

అణోః, అణీయాన్, మహతః, మహీయాన్, త్వం, ఏవ, మాన్యః, జగదేకహేతో, విశ్వాధికాశాస్య, పరాత్పరేశ, తామ్రాయ, దేవాయ, నమః, నమః, తే

'అణోరణీయాన్' సూక్ష్మానికన్నా సూక్ష్మమైనవాడా **'మహతోమహీయాన్'** పెద్దదానికన్నా పెద్దదైనవాడా! **'త్వం'** నువ్వు **'ఏవ'** నిశ్చయముగా **'మాన్యః'** గౌరవించదగినవాడవు, **'జగదేకహేతో'** జగత్తుకు కారణమైనవాడా! **'విశ్వాధికాశాస్య'** అందరికన్నా అధికుడవు అందరికీ ఆశాజనకుడవు **'పరాత్పరేశ'** ఉత్కృష్టమైనవాటికన్నా ఉత్కృష్టమైన ఓ! ఈశ! **'తామ్రాయ'** తామ్రవర్ణముకలిగిన **'దేవాయ'** ప్రకాశస్వరూపుడకు **'నమః'** నమస్కారము, **'తే'** నీకు **'నమః'** నమస్కారము

సూక్ష్మానికన్నా సూక్ష్మమైనవాడా పెద్దదానికన్నా పెద్దదైనవాడా! నువ్వు నిశ్చయముగా గౌరవించదగినవాడవు, జగత్తుకు కారణమైనవాడా! అందరికన్నా అధికుడవు అందరికీ ఆశాజనకుడవు ఉత్కృష్టమైనవాటికన్నా ఉత్కృష్టమైన ఓ! ఈశ! తామ్రవర్ణముకలిగిన ప్రకాశస్వరూపుడకు నమస్కారము, నీకు నమస్కారము.

त्वत्तो जगज्जन्म भवत्यनन्त
त्वत्तो जगद्रक्षणमिन्दु मौले ।
त्वय्येव नाशं समुपैति लोकः
शङ्खाय देवाय नमो नमस्ते ।। 51

త్వత్తో జగజ్జన్మ భవత్యనన్త
త్వత్తో జగద్రక్షణమిన్దు మౌలే |
త్వయ్యేవ నాశం సముపైతి లోకః
శఙ్ఖాయ దేవాయ నమో నమస్తే || 51 ||

త్వత్, తః, జగత్-జన్మ, భవతి, అనన్త, త్వత్, తః, జగద్రక్షణం, ఇన్దు, మౌలే, త్వయి, ఏవ, నాశం, సముపైతి, లోకః, శఙ్ఖాయ, దేవాయ, నమః, నమః, తే

'అనన్త' ఓ! అనన్త! **'త్వతః'** నీ నుండి **'జగత్-జన్మ'** జగత్తు యొక్క ఉత్పత్తి **'భవతి'** జరుగుతుంది. **'త్వతః'** నీ నుండి **'జగద్రక్షణం'** జగత్తు యొక్క స్థితి జరుగుతుంది. **'ఇన్దుమౌలే'** ఓ! చంద్రశేఖరా! **'త్వయి'** నీ యందు **'ఏవ'** మాత్రమే **'లోకః'** జగత్తు **'నాశం'** లయం **'సముపైతి'** ప్రాప్తిస్తుంది. **'శఙ్ఖాయ'** వృషభమునకు **'దేవాయ'** దేవునకి **'నమః'** నమస్కారము, **'తే'** నీకు **'నమః'** నమస్కారము.

ఓ! అనన్త! నీ నుండి గత్తు యొక్క ఉత్పత్తి జరుగుతుంది. నీ నుండి జగత్తు యొక్క స్థితి జరుగుతుంది. ఓ! చంద్రశేఖరా! నీ యందు మాత్రమే జగత్తు లయం ప్రాప్తిస్తుంది. వృషభమునకు దేవునకి నమస్కారము, నీకు నమస్కారము.

त्वमेव यज्ञादि फलप्रदाता
त्वमेव शैवोत्तम धर्मगोप्ता ।
त्वमेव नानाविध सृष्टिकर्ता
उग्राय देवाय नमो नमस्ते ।। 52

త్వమేవ యజ్ఞాది ఫలప్రదాతా
త్వమేవ శైవోత్తమ ధర్మగోప్తా |
త్వమేవ నానావిధ సృష్టికర్తా
ఉగ్రాయ దేవాయ నమో నమస్తే || 52 ||

త్వం, ఏవ, యజ్ఞాది, ఫలప్రదాతా, త్వం, ఏవ, శైవోత్తమః , ధర్మగోప్తా, త్వం, ఏవ, నానావిధ, సృష్టికర్తా, ఉగ్రాయ, దేవాయ, నమః, నమః, తే

'త్వం' నువ్వు **'ఏవ'** మాత్రమే **'యజ్ఞాది'** యజ్ఞాది కర్మలకు **'ఫలప్రదాతా'** ఫలప్రదాతవు. **'త్వం'** నువ్వు **'ఏవ'** మాత్రమే **'శైవోత్తమః'** ఉత్తమశైవుల **'ధర్మగోప్తా'** ధర్మాన్ని రక్షించేవాడవు **'త్వం'** నువ్వు **'ఏవ'** మాత్రమే **'నానావిధ'** వివిధముల **'సృష్టికర్తా'** సృష్టులకు కర్తవు. **'ఉగ్రాయ'** ఉగ్రునకి **'దేవాయ'** భాసించేవాడికి **'నమః'** నమస్కారము. **'తే'** నీకు **'నమః'** నమస్కారము.

నువ్వు మాత్రమే యజ్ఞాది కర్మలకు ఫలప్రదాతవు. నువ్వు మాత్రమే ఉత్తమశైవుల ధర్మాన్ని రక్షించేవాడవు నువ్వు మాత్రమే వివిధముల సృష్టులకు కర్తవు. ఉగ్రునకి భాసించేవాడికి నమస్కారము. నీకు నమస్కారము.


त्वत्तो न किञ्चित्(कश्चित्)परम स्त्रिलोके
त्वामेव वेदोत्तममामनन्ति ।
त्वामेव शान्तं शरणं प्रपद्ये
भीमाय देवाय नमो नमस्ते ॥ 53

త్వత్తో న <u>కిఞ్చిత్పరమస్తిలోకే</u>
త్వామేవ వేదోత్తమమామనన్తి |
త్వామేవ శాన్తం శరణం ప్రపద్యే
భీమాయ దేవాయ నమో నమస్తే || 53 ||

త్వతః, న, కిఞ్చిత్, పరం, అస్తి, లోకే, త్వాం, ఏవ, వేదోత్తమం, ఆమనన్తి, త్వాం, ఏవ, శాన్తం, శరణం, ప్రపద్యే, భీమాయ, దేవాయ, నమః, నమః, తే

'లోకే' లోకములో **'త్వతః'** నీ కన్నా **'పరం'** గొప్పది **'కిఞ్చిత్** ' కొంచెం **'న అస్తి'** లేదు **'త్వాం ఏవ'** నిన్నే **'వేదోత్తమం'** ఉత్తముడిగా వేదములు **'ఆమనన్తి'** స్మరిస్తాయి. **'శాన్తం'** శాంతస్వరూపుడవైన **'త్వాం ఏవ'** నిన్నే **'శరణం'** శరణు **'ప్రపద్యే'** వేడుకుంటున్నాను **'భీమాయ'** భయంకరుడవైన **'దేవాయ'** ప్రకాశస్వరూపుడకు **'నమః'** నమస్కారము **'తే'** నీకు **'నమః'** నమస్కారము

లోకములో నీ కన్నా గొప్పది కొంచెం కూడా లేదు. నిన్నే ఉత్తముడిగా వేదములు స్మరిస్తాయి. శాంతస్వరూపుడవైన నిన్నే శరణు వేడుకుంటున్నాను, భయంకరుడవైన ప్రకాశస్వరూపడవైన నీకు నమస్కారము.


त्वमेव मौनीन्द्रमनस्सरोज-
धर्मं प्रविष्टः शिपिविष्ट शम्भो ।
त्वमेव पूर्णः पुरुषः पुराणो
मयोभवाय प्रणतोऽस्मि नित्यम् ॥ 54

త్వమేవ మౌనీన్ద్రమనస్సరోజ-
ధర్మం ప్రవిష్టః శిపివిష్ట శమ్భో |
త్వమేవ పూర్ణః పురుషః పురాణో
మయోభవాయ ప్రణతోఽస్మి నిత్యమ్ || 54 ||

త్వం, ఏవ, మౌనీన్ద్రమనస్సరోజధర్మం, ప్రవిష్టః, శిపివిష్ట, శమ్భో, త్వం, ఏవ, పూర్ణః, పురుషః, పురాణః, మయోభవాయ, ప్రణతః, అస్మి, నిత్యం

'త్వం ఏవ' నీవే **'మౌనిస్వంమనస్సరోజధర్మం'** మునుల మనస్సు అనే సరోవరంలో ఉన్న కమలానివి **'త్వం ఏవ'** నీవే **'పూర్ణః'** పూర్ణుడవు **'పురాణః'** అనాది **'పురుషః'** పురుషుడవు. **'మయోభవాయ'** సుఖాన్ని ఇచ్చే నీకు **'నిత్యం'** ఎల్లవేళలా **'ప్రణతః అస్మి'** నమస్కరిస్తున్నాను

నీవే మునుల మనస్సు అనే సరోవరంలో ఉన్న కమలానివి, నీవే పూర్ణుడవు అనాది పురుషుడవు. సుఖాన్ని ఇచ్చే నీకు ఎల్లవేళలా నమస్కరిస్తున్నాను.

त्वामनन्तमनाद्यन्तमामनन्ति महर्षयः ।
त्वमेव कर्मफलः शङ्कराय नमोऽस्तु ते ॥ 55

త్వామనన్తమనాద్యన్తమామనన్తి మహర్షయః |
త్వమేవ కర్మఫలః శఙ్కరాయ నమోఽస్తు తే || 55 ||

త్వాం, అనన్తం, అనాద్యన్తం, ఆమనన్తి, మహర్షయః, త్వం, ఏవ, కర్మఫలః, శఙ్కరాయ, నమః, అస్తు, తే

'మహర్షయః' మహర్షులు **'త్వాం'** నిన్ను **'అనన్తం'** అనంతుడవని **'అనాద్యన్తం'** ఆది అంతము లేనివాడవని **'ఆమనన్తి'** ఘోషిస్తారు. **'త్వం ఏవ'** నీవే **'కర్మఫలః'** కర్మల ఫలమువు. అలాంటి **'శఙ్కరాయ'** శంకరుడవైన(శుభమును చేసే) **'తే'** నీకు **'నమః అస్తు'** నమస్కారము

మహర్షులు నిన్ను అనంతుడవని ఆది అంతము లేనివాడవని ఘోషిస్తారు. నీవే కర్మల ఫలమువు. అలాంటి శంకరుడవైన(శుభమును చేసే) నీకు నమస్కారము.

त्वमेव भक्तमन्दारो बृन्दारक वरप्रदः ।
त्वमेवाभीष्टदो नित्यं महादेवाय ते नमः ॥ 56

త్వమేవ భక్తమన్దారో బృన్దారక వరప్రదః |
త్వమేవాభీష్టదో నిత్యం మహాదేవాయ తే నమః || 56 ||

త్వం, ఏవ, భక్తమన్దారః, బృన్దారక, వరప్రదః, త్వం, ఏవ, అభీష్టదః, నిత్యం, మహాదేవాయ, తే, నమః

'త్వం ఏవ' నీవే **'భక్తమన్దారః'** భక్తులకు మందారకల్పవృక్షానివి **'బృన్దారక'** దేవతలచే పూజింపబడేవాడివి **'వరప్రదః'** వరములు ఇచ్చేవాడివి, **'త్వం ఏవ'** నీవే వరప్రదాతవు, **'నిత్యం'** ఎల్లవేళలా **'అభీష్టదః'** అభీష్టములు ఇచ్చేవాడివి అలాంటి **'మహాదేవాయ'** మహాదేవునకు **'తే నమః'** నీకు నమస్కారము.

నీవే భక్తులకు మందారకల్పవృక్షానివి, దేవతలచే పూజింపబడేవాడివి, నీవే వరప్రదాతవు ఎల్లవేళలా అభీష్టములు ఇచ్చేవాడివి. అలాంటి మహాదేవునకు నీకు నమస్కారము.

त्वामेवानन्तमीशानं त्वामेव जगदीश्वरम् ।
वदन्ति निगमाः सर्वे महेशातो नतोऽस्म्यहम् ॥ 57

త్వామేవానన్తమీశానం త్వామేవ జగదీశ్వరమ్ |
వదన్తి నిగమాః సర్వే మహేశాతో నతోఽస్మ్యహమ్ || 57 ||

త్వాం, ఏవ, అనన్తం, ఈశానం, త్వాం, ఏవ, జగదీశ్వరమ్, వదన్తి, నిగమాః, సర్వే, మహేశాతః (??) (మహేశానః) , నతః, అస్మి, అహమ్

'**సర్వే**' అన్నీ '**నిగమాః**' వేదములూ '**త్వాం ఏవ**' నిన్నే '**అనన్తం**' అనంతుడవని '**ఈశానం**' ఈశానుడవని '**జగదీశ్వరమ్**' జగదీశ్వరుడివి అని '**వదన్తి**' అంటున్నాయి. అలాంటి '**మహేశాతః**' మహేశ్వరుడవు '**త్వాం ఏవ**' నిన్నే '**అహమ్**' నేను '**నతః అస్మి**' నమస్కరిస్తున్నాను.

అన్నీ వేదములూ నిన్నే అనంతుడవని, ఈశానుడవని, జగదీశ్వరుడివి అని అంటున్నాయి. అలాంటి మహేశ్వరుడవు నిన్ను నేను నమస్కరిస్తున్నాను.

यादृशं त्वं (शस्त्वं) महादेव न जाने तत्वतः शिव ।
वेदैरपि न ते रूपं ज्ञान(त) मीशानतोऽस्मि ते ॥ 58

యాదృశం త్వం మహాదేవ న జానే తత్వతః శివ |
వేదైరపి న తే రూపం జ్ఞాన(త) మీశానతోఽస్మి తే || 58 ||

యాదృశం, త్వం, మహాదేవ, న, జానే, తత్వతః, శివ, వేదైః, అపి, న, తే, రూపం, జ్ఞాతం, ఈశానతః, అస్మి, తే

'**మహాదేవ**' ఓ! మహాదేవా! '**త్వం**' **నీవు** '**తత్వతః**' **యదార్థముగా** '**యాదృశం**' **దేనిలాగా ఉంటావో** '**న జానే**' నాకు తెలవదు. '**శివ**' ఓ! శివా! '**వేదైః**' వేదముల చేత '**అపి**' కూడా '**తే**' నీయొక్క '**రూపం**' స్వరూపము '**న జ్ఞాతం**' తెలియబడుటలేదు. '**ఈశానతః**' ఈశానుడివైన నీవలన '**తే**' నీ వాడిగా '**అస్మి**' నేను ఉన్నాను.

ఓ! మహాదేవా! నీవు యదార్థముగా దేనిలాగా ఉంటావో నాకు తెలవదు. ఓ! శివా! వేదముల చేత కూడా నీయొక్క స్వరూపము తెలియబడుటలేదు. ఈశానుడివైన నీవలన, నీ వాడిగా నేను ఉన్నాను.

त्वदन्यं न भजामीश त्वदन्यं(न्न)नश्शृणोम्ययम् ।
त्वदन्यं न स्मरामीश त्वदन्यं न भजाम्यहम् ॥ 59

త్వదన్యం న భజామీశ త్వదన్యం న శృణోమ్యహమ్ |
త్వదన్యం న స్మరామీశ త్వదన్యం న భజామ్యహమ్ || 59 ||

త్వత్, అన్యం, న, భజామి, ఈశ, త్వత్, అన్యం, న, శృణోమి, అహమ్, త్వత్, అన్యం, న, స్మరామి, ఈశ, త్వత్, అన్యం, న, భజామి, అహమ్

'**ఈశ**' ఓ! ఈశా! '**త్వత్ అన్యం**' నీకు అన్యమైన దానిని '**న భజామి**' భజించను, '**త్వత్ అన్యం**' నీకు అన్యమైన దానిని '**అహమ్**' నేను '**శృణోమి**' వినను. '**ఈశ**' ఓ! ఈశా! '**త్వత్ అన్యం**' నీకు అన్యమైన దానిని '**న స్మరామి**' స్మరించను '**త్వత్ అన్యం**' నీకు అన్యమైన దానిని '**అహమ్**' నేను '**న భజామి**' భజించను

ఓ! ఈశా! నీకు అన్యమైన దానిని భజించను, నీకు అన్యమైన దానిని నేను వినను. ఓ! ఈశా! నీకు అన్యమైన దానిని స్మరించను నీకు అన్యమైన దానిని నేను భజించను.

न शिवान्यं पूजयामि शिवान्यःपूज्य एव न ।
न शिवान्यं पूजयामि शिवान्यश्चिन्त्य एव न । 60

న శివాన్యం పూజయామి శివాన్యః పూజ్య ఏవ న |
న శివాన్యం పూజయామి శివాన్యశ్చిన్త్య ఏవ న || 60 ||

న, శివాన్యం, పూజయామి, శివాన్యః, పూజ్య, ఏవ, న, న, శివాన్యం, పూజయామి, శివాన్యః, చిన్త్య, ఏవ, న

'శివాన్యం' శివునికి అన్యమైనదానిని **'న పూజయామి'** పూజించను, **'శివాన్యః'** శివునికి అన్యమైనది **'పూజ్య ఏవ న'** పూజించదగ్గదే కాదు. **'శివాన్యం'** శివునికి అన్యమైనదానిని **'న పూజయామి'** పూజించను **'శివాన్యః'** శివునికి అన్యమైన దానిని **'చిన్త్య ఏవ న'** చింతన కూడా చేయను.

శివునికి అన్యమైనదానిని పూజించను, శివునికి అన్యమైనది పూజించదగ్గదే కాదు. శివునికి అన్యమైనదానిని పూజించను శివునికి అన్యమైనదానిని చింతన కూడా చేయను.

कर्मणा मनसा वाचा त्वामेव शरणं गतः ।
भृत्यत्वेन महादेव मामङ्गीकुरु शङ्कर ॥ 61

కర్మణా మనసా వాచా త్వామేవ శరణం గతః |
భృత్యత్వేన మహాదేవ మామఙ్గీకురు శఙ్కర || 61 ||

కర్మణా, మనసా, వాచా, త్వాం, ఏవ, శరణం, గతః, భృత్యత్వేన, మహాదేవ, మాం, అఙ్గీకురు, శఙ్కర

'మహాదేవ' ఓ! మహాదేవా! **'కర్మణా'** చేతలతో **'మనసా'** మనస్సుతో **'వాచా'** వాక్కుతో **'త్వాం ఏవ'** నిన్నే **'శరణం గతః'** శరణు చేరాను. **'శఙ్కర'** ఓ! శఙ్కరా! **'భృత్యత్వేన'** సేవకునిగా **'మాం'** నన్ను **'అఙ్గీకురు'** స్వీకరించు అంగీకరించు.

ఓ! మహాదేవా! చేతలతో మనస్సుతో వాక్కుతో నిన్నే శరణు చేరాను. ఓ! శఙ్కరా! సేవకుని వలే నన్ను స్వీకరించు/ అంగీకరించు.

पूतोऽस्मि पुण्यदेहोऽस्मि धन्योऽस्मि परमेश्वर ।
यतस्त्वत्पादकमलं दृष्टमद्य मया शिव ॥ 62

పూతోఽస్మి పుణ్యదేహోఽస్మి ధన్యోఽస్మి పరమేశ్వర |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 62 ||

పూతః, అస్మి, పుణ్యదేహః, అస్మి, ధన్యః, అస్మి, పరమేశ్వర, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'పరమేశ్వర' ఓ! పరమేశ్వరా! **'పూతః అస్మి'** శుద్ధుడనయ్యాను, **'పుణ్యదేహః అస్మి'** పుణ్యమైన శరీరముకలవాడిని అయ్యాను, **'ధన్యః అస్మి'** ధన్యుడను **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

ఓ! పరమేశ్వరా! ఇవ్వాళ శుద్ధుడనయ్యాను, పుణ్యమైన శరీరముకలవాడిని అయ్యాను, ధన్యుడను అయ్యాను ఎందువలన అంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

तपः फलितमद्यैव पुराकृतमहर्निशम् ।
यतस्त्वत्पादकमलं .... ॥ 63

తపః ఫలితమద్యైవ పురాకృతమహర్నిశమ్ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 63 ||

తపః, ఫలితం, అద్య, ఏవ, పురాకృతం, అహర్నిశమ్, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'పురాకృతం' పూర్వము **'అహర్నిశమ్'** అహర్నిశలు చేసిన **'తపః'** తపస్సు **'అద్య ఏవ'** ఇవ్వాళే **'ఫలితం'** ఫలించినది. **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

పూర్వము అహర్నిశలు చేసిన తపస్సు ఇవ్వాళే ఫలించినది. ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

सा लिङ्गपूजा फलिता या कृता पूर्वमादरात् ।
यतस्त्वत्पाद .... ॥ 64

సా లిఙ్గపూజా ఫలితా యా కృతా పూర్వమాదరాత్ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 64 ||

సా, లిఙ్గపూజా, ఫలితా, యా, కృతా, పూర్వం, ఆదరాత్, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'పూర్వం' పూర్వము **'ఆదరాత్'** ఆదరభావముతో **'యా'** ఏ **'లిఙ్గపూజా'** లిఙ్గపూజ **'కృతా'** చేయబడినదో **'సా'** అది **'ఫలితా'** ఫలించినది, **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

పూర్వము ఆదరభావముతో ఏ లిఙ్గపూజ చేయబడినదో అది ఫలించినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

धन्या ममाभवन्माता पिता धन्योऽभवन्मम ।
यतस्त्वत्पाद .... ॥ 65

ధన్యా మమాభవన్మాతా పితా ధన్యోఽభవన్మమ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 65 ||

ధన్యా, మమ, అభవన్, మాతా, పితా, ధన్యః అభవన్ మమ, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**మమ**' నా '**మాతా**' తల్లి '**ధన్యా**' ధన్యురాలు '**అభవత్**' అయ్యారు '**మమ**' నా '**పితా**' తండ్రి '**ధన్యః**' ధన్యులు '**అభవత్**' అయ్యారు, '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది
నా తల్లి ధన్యురాలు అయ్యారు, నా తండ్రి ధన్యులు అయ్యారు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

धन्या मद्वंशजाः सर्वे धन्यं मत्कुलमुत्तमम् ।
यतस्त्वत्पाद .... ॥ 66

ధన్యా మద్వంశజాః సర్వే ధన్యం మత్కులముత్తమమ్ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 66 ||

ధన్యాః, మద్వంశజాః, సర్వే, ధన్యం, మత్, కులం, ఉత్తమమ్, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**మద్వంశజాః**' నా వంశములో పుట్టినవారు '**సర్వే**' అందరూ '**ధన్యాః**' ధన్యులు '**మత్** ' నాయొక్క '**కులం**' వంశం '**ధన్యం**' ధన్యము '**ఉత్తమమ్**' ఉత్తమమైనది. '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది
నా వంశములో పుట్టినవారు అందరూ ధన్యులు, నా యొక్క వంశం ధన్యము ఉత్తమమైనది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

जप्तः पञ्चाक्षरः शुद्धः फलितः श्रुतिसम्मतः ।
यतस्त्वत्पाद .... ॥ 67

జప్తః పఞ్చాక్షరః శుద్ధః ఫలితః శృతిసమ్మతః |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 67 ||

జప్తః, పఞ్చాక్షరః, శుద్ధః, ఫలితః, శృతిసమ్మతః, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**శుద్ధః**' శుద్ధముగా '**శృతిసమ్మతః**' శృతిసమ్మతముగా '**జప్తః**' జపించబడిన '**పఞ్చాక్షరః**' పఞ్చాక్షరములు '**ఫలితః**' ఫలించినది '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది
శుద్ధముగా శృతిసమ్మతముగా జపించబడిన పఞ్చాక్షరము ఫలించినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

पूर्वार्जितानि पुण्यानि फलितानि सदाशिव ।
यतस्त्वत्पाद .... ॥ 68

పూర్వార్జితాని పుణ్యాని ఫలితాని సదాశివ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 68 ||

పూర్వార్జితాని, పుణ్యాని, ఫలితాని, సదాశివ , యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'సదాశివ' ఓ! సదాశివా! **'పూర్వార్జితాని'** పూర్వము ఆర్జించిన **'పుణ్యాని'** పుణ్యములు **'ఫలితాని'** ఫలించినవి, **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

ఓ! సదాశివా! పూర్వము ఆర్జించిన పుణ్యములు ఫలించినవి, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

तत्तत्कालकृताः सर्वे धर्माश्च फलिताः शुभाः ।
यतस्त्वत्पाद .... ॥ 69

తత్తత్కాలకృతాః సర్వే ధర్మాశ్చ ఫలితాః శుభాః |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 69 ||

తత్, తత్, కాలకృతాః, సర్వే, ధర్మాః, చ, ఫలితాః, శుభాః, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'తత్ తత్' ఆ యా **'కాలకృతాః'** కాలములలో చేయబడిన **'శుభాః'** శుభములు **'చ'** మరియు **'ధర్మాః'** ధర్మములు **'ఫలితాః'** ఫలించినవి, **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

ఆ యా కాలములలో చేయబడిన శుభములు మరియు ధర్మములు ఫలించినవి, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

प्रायशो वह्नयः प्रीता यथाकालं हुता मया ।
यतस्त्वत्पाद .... ॥ 70

ప్రాయశో వహ్నయః ప్రీతా యథాకాలం హుతా మయా |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 70 ||

ప్రాయశః, వహ్నయః, ప్రీతాః, యథాకాలం, హుతా, మయా , యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'ప్రాయశః' సాధారణంగా **'యథాకాలం వహ్నయః'** ఏకాలములో కాలములో వెలిగించిన అగ్నులు ఆకాలములో **'హుతా'** విలిగించబడి **'ప్రీతాః'** ప్రీతిచెందినవి, **'యతః'** ఎందువలన అంటే **'శివ'** ఓ! శివా! **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'త్వత్'** నీయొక్క **'పాదకమలం'** పాదము అనే కమలము **'దృష్టం'** చూడబడినది

సాధారణంగా ఏకాలములో వెలిగించిన అగ్నులు ఆకాలములో విలిగించబడి ప్రీతిచెందినవి ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

ऋषय: पितर: साध्या: प्रीता: प्रायोऽधुना विभो ।
यतस्त्वत्पाद .... ॥ 71

ఋషయః పితరః సాధ్యాః ప్రీతాః ప్రాయోఽధునా విభో |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 71 ||

ఋషయః, పితరః, సాధ్యాః, ప్రీతాః, ప్రాయః, అధునా, విభో, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**విభో**' ఓ! విభో! '**ప్రాయః**' సాధారణంగా '**ఋషయః**' ఋషులు '**పితరః**' పితరులు '**సాధ్యాః**' సాధ్యులు '**అధునా**' ఇప్పుడు '**ప్రీతాః**' ప్రీతిచెందారు, '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది

ఓ! విభో! సాధారణంగా ఋషులు పితరులు సాధ్యులు ఇప్పుడు ప్రీతిచెందారు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

नान्तोऽस्ति मम भाग्यस्य भाग्यमीदृङ् न कस्यचित् ।
यतस्त्वत्पादकमलं .... ॥ 72

నాన్తోఽస్తి మమ భాగ్యస్య భాగ్యమీదృజ్ న కస్యచిత్ |
యతస్త్వత్పాదకమలం దృష్టమద్య మయా శివ || 72 ||

న, అన్తః, అస్తి, మమ, భాగ్యస్య, భాగ్యం, ఈదృక్, న, కస్యచిత్, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**ఈదృక్**' ఇలాంటి '**మమ**' నా '**భాగ్యం**' భాగ్యము '**న, కస్యచిత్**' వేరేవారికి లేదు, ఈ '**భాగ్యస్య**' బాగ్యానికి '**న అన్తః**' అంతము లేదు '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది

ఇలాంటి నా భాగ్యము వేరే వారికి లేదు, ఈ భాగ్యానికి అంతము లేదు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

भाग्यस्य परिपाकोऽयं जात एव हितार्थदः ।
यतस्त्वपादकमलं दृष्टमेव मया शिव ॥ 73

భాగ్యస్య పరిపాకోఁయం జాత ఏవ హితార్థదః |
యతస్త్వపాదకమలం దృష్టమేవ మయా శివ || 73 ||

భాగ్యస్య, పరిపాకః, అయం, జాతః, ఏవ, హితార్థదః, యతః, త్వత్, పాదకమలం, దృష్టం, అద్య, మయా, శివ

'**అయం**' ఈ '**భాగ్యస్య**' భాగ్యము యొక్క '**పరిపాకః**' పక్వత '**హితార్థదః**' హితము చేయుటకే '**జాతః**' జరిగినది, '**యతః**' ఎందువలన అంటే '**శివ**' ఓ! శివా! '**అద్య**' ఇవ్వాళ '**మయా**' నాచేత '**త్వత్**' నీయొక్క '**పాదకమలం**' పాదము అనే కమలము '**దృష్టం**' చూడబడినది

ఈ భాగ్యము యొక్క పక్వత, హితము చేయుటకే జరిగినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

स्तुत्वैवं बहुधा बालः प्रणम्य च मुहुर्मुहुः ।
कृताञ्जलिपुटो भूत्वा तस्थौ सन्तुष्टमानसः ॥ 74

స్తుత్వైవం బహుధా బాలః ప్రణమ్య చ ముహుర్ముహుః |
కృతాఞ్జలిపుటో భూత్వా తస్థౌ సన్తుష్టమానసః || 74 ||

స్తుత్వా, ఏవం, బహుధా, బాలః, ప్రణమ్య, చ, ముహుః, ముహుః, కృతాఞ్జలిపుటః, భూత్వా, తస్థౌ, సన్తుష్టమానసః

'బాలః' ఆ బాలుడు **'ఏవం'** ఇలా **'బహుధా'** విధములుగా **'స్తుత్వా'** స్తుతించి **'ముహుః ముహుః'** మళ్ళీ మళ్ళీ **'ప్రణమ్య'** ప్రణామాలు చేసి **'చ'** మరియు **'కృతాఞ్జలిపుటః'** చేతులుజోడించి **'సన్తుష్టమానసః'** మనస్సంతా సంతోషముతో **'భూత్వా'** ఉన్నవాడై **'తస్థౌ'** నిలబడిపోయెను.

ఆ బాలుడు ఇలా విధములుగా స్తుతించి, మళ్ళీ మళ్ళీ ప్రణామాలు చేసి మరియు చేతులుజోడించి, మనస్సంతా సంతోషముతో ఉన్నవాడై నిలబడిపోయెను.

तस्यास्थिमात्रावशिष्टमङ्गं स्पृष्टं मया ततः ।
गाणापत्यमपि प्रीत्या दत्तं तस्मै मनोरमे ॥ 75

తస్యాస్థిమాత్రావశిష్టమఙ్గం స్పృష్టం మయా తతః |
గాణాపత్యమపి ప్రీత్యా దత్తం తస్మై మనోరమే || 75 ||

తస్య, అస్థిమాత్రావశిష్టం, అఙ్గం, స్పృష్టం, మయా, తతః, గాణాపత్యం, అపి, ప్రీత్యా, దత్తం, తస్మై, మనోరమే

'మనోరమే' ఓ! మనోరమా! **'అస్థిమాత్రావశిష్టం'** ఎముకలు మాత్రమే మిగిలిన **'తస్య'** అతని **'అఙ్గం'** శరీరము **'మయా'** నాచేత **'స్పృష్టం'** స్పర్శించబడినది **'తతః'** అప్పుడు **'తస్మై'** అతనికి **'గాణాపత్యం'** గాణపత్యం **'అపి'** కూడా **'ప్రీత్యా'** ప్రేమతో **'దత్తం'** నాచేత ఇవ్వబడినది

ఓ! మనోరమా! ఎముకలు మాత్రమే మిగిలిన అతని శరీరము నాచేత స్పర్శించబడినది, అప్పుడు అతనికి గాణపత్యం కూడా ప్రేమతో నాచేత ఇవ్వబడినది.

ज्ञानवापीरक्षणार्थं तत्तटे स्थापितो मया ।
वरोऽन्योऽपि मया दत्तः सन्तुष्टेन ततः परम् ॥ 76

జ్ఞానవాపీరక్షణార్థం తత్తటే స్థాపితో మయా |
వరోఽన్యోఽపి మయా దత్తః సన్తుష్టేన తతః పరమ్ || 76 ||

జ్ఞానవాపి, రక్షణార్థం, తత్, తటే, స్థాపితః, మయా, వరః, అన్యః, అపి, మయా, దత్తః, సన్తుష్టేన, తతః, పరమ్

'జ్ఞానవాపీ' జ్ఞానవాపిని **'రక్షణార్థం'** రక్షించడానికి **'తత్'** దాని **'తటే'** తీరమున **'మయా'** నా చేత **'స్థాపితః'** స్థాపింపబడ్డాడు. **'తతః పరమ్'** దాని తరవాత **'అన్యః'** మరొక **'వరః'** వరము **'అపి'** కూడా **'సన్తుష్టేన'** సంతోషముతో **'మయా'** నాచేత **'దత్తః'** ఇవ్వబడినది

జ్ఞానవాపిని రక్షించడానికి దాని తీరమున నా చేత స్థాపింపబడ్డాడు. దాని తరవాత మరొక వరము కూడా సంతోషముతో నాచేత ఇవ్వబడినది.

त्वत्कृतं स्तोत्रममलं यः पठेत्सततं शुचिः ।
काशीवासोऽनिशं तस्य भवतीति वरानने ॥ 77

త్వత్కృతం స్తోత్రమమలం యః పఠేత్సతతం శుచిః |
కాశీవాసోఽనిశం తస్య భవతీతి వరాననే || 77 ||

త్వత్, కృతం, స్తోత్రం, అమలం, యః, పఠేత్, సతతం, శుచిః, కాశీవాసః, అనిశం, తస్య, భవతి, ఇతి, వరాననే

'వరాననే' ఓ! వరాననా! **'త్వత్'** నీ చేత **'కృతం'** చేయబడిన **'అమలం'** పవిత్రమైన **'స్తోత్రం'** స్తోత్రం **'అనిశం'** ప్రతిరోజు **'శుచిః'** శుచిగా **'యః'** ఎవడు **'పఠేత్'** చదువుతాడో **'తస్య'** అతనికి **'కాశీవాసః'** కాశీవాసం **'భవతి'** జరుగుతుంది (లభిస్తుంది) **'ఇతి'** అని వరాన్ని ఇచ్చాను.

ఓ! వరాననా! నీ చేత (ఆ బాలకుని చేత) చేయబడిన పవిత్రమైన స్తోత్రం ప్రతిరోజు శుచిగా ఎవడు చదువుతాడో అతనికి కాశీవాసం లభిస్తుంది అని వరాన్ని ఇచ్చాను.

तदाप्रभृति तत्तीरे दण्डं काञ्चनमुद्वहन् ।
तिष्ठत्यत्यन्तसन्तुष्टः पूर्णभद्रसुतः शिशुः ॥ 78

తదాప్రభృతి తత్తీరే దణ్డం కాఞ్చనముద్వహన్ |
తిష్ఠత్యత్యన్తసన్తుష్టః పూర్ణభద్రసుతః శిశుః || 78 ||

తదా, ప్రభృతి, తత్, తీరే, దణ్డం, కాఞ్చనం, ఉద్వహన్, తిష్ఠతి, అత్యన్తసన్తుష్టః, పూర్ణభద్రసుతః, శిశుః

'అత్యన్తసన్తుష్టః' మిక్కిలి సంతోషించిన **'పూర్ణభద్రసుతః'** పూర్ణభద్రునికుమారుడుకు అయిన **'శిశుః'** ఆ పిల్లవాడు **'తదా ప్రభృతి'** అప్పటినుంచి **'కాఞ్చనం'** బంగారు **'దణ్డం'** దండం **'ఉద్వహన్'** ధరించి **'తత్ తీరే'** దాని తీరమున **'తిష్ఠతి'** ఉన్నాడు

మిక్కిలి సంతోషించిన పూర్ణభద్రునికుమారుడుకు అయిన ఆ పిల్లవాడు అప్పటినుంచి బంగారు దండం ధరించి దాని తీరమున ఉన్నాడు.

तेनैव ताड्यते लोकः शिवद्वेषकरः सदा ।
ब्रह्मादयोऽपि तं पूर्वमर्चयन्त्यधुना शुभे ॥ 79

తేనైవ తాడ్యతే లోకః శివద్వేషకరః సదా |
బ్రహ్మాదయోఽపి తం పూర్వమర్చయన్త్యధునా శుభే || 79 ||

తేన, ఏవ, తాడ్యతే, లోకః, శివద్వేషకరః, సదా, బ్రహ్మాదయః, అపి, తం, పూర్వం, అర్చయన్తి, అధునా, శుభే

'శివద్వేషకరః' శివుని ద్వేషించేవారు **'లోకః'** లోకము **'తేన ఏవ'** అతనిచేతనే **'సదా'** ఎప్పుడూ **'తాడ్యతే'** దెబ్బలు కొట్టబడతారు. **'బ్రహ్మాదయః'** బ్రహ్మాదులు **'అధునా'** ఇప్పుడు **'అపి'** కూడా **'శుభే'** శుభములలో **'పూర్వం'** ముందు **'తం'** అతణ్ణి **'అర్చయన్తి'** అర్చిస్తారు

శివుని ద్వేషించేవారు లోకము అతనిచేతనే ఎప్పుడూ దెబ్బలు కొట్టబడతారు. బ్రహ్మాదులు ఇప్పుడు కూడా శుభములలో ముందు అతణ్ణి అర్చిస్తారు.

काशीवियोगं तनुते स एव कुपितः सदा ।
मुनीनां मानवानां च देवानामपि शिक्षकः ॥ 80

కాశీవియోగం తనుతే స ఏవ కుపితః సదా |
మునీనాం మానవానాం చ దేవానామపి శిక్షకః || 80 ||

కాశీవియోగం, తనుతే, సః, ఏవ, కుపితః, సదా, మునీనాం, మానవానాం, చ, దేవానాం, అపి, శిక్షకః

'సః' అతను **'ఏవ'** కేవలం **'కుపితః'** కోపిస్తే **'కాశీవియోగం'** కాశీ వియోగం **'తనుతే'** వ్యక్తమవుతుంది/జరుగుతుంది, **'మునీనాం'** మునులని **'మానవానాం'** మానవులని **'చ'** మరియు **'దేవానాం'** దేవతలని **'అపి'** కూడా **'శిక్షకః'** శిక్షించేవాడు.

అతను కేవలం కోపిస్తే, కాశీ వియోగం జరుగుతుంది, మరియు మునులని మానవులని దేవతలని కూడా అతను శిక్షించేవాడు.

दण्डपाणिकृपा यस्मिन् न भविष्यति सर्वथा ।
स विहाय तदा काशीं याति देशान्तरं प्रति ॥ 81

దణ్డపాణికృపా యస్మిన్ న భవిష్యతి సర్వథా |
స విహాయ తదా కాశీం యాతి దేశాన్తరం ప్రతి || 81 ||

దణ్డపాణికృపా, యస్మిన్, న, భవిష్యతి, సర్వథా, సః, విహాయ, తదా, కాశీం, యాతి, దేశాన్తరం, ప్రతి

'యస్మిన్' ఎవనియందు **'సర్వథా'** అన్నివిధాలా **'దణ్డపాణికృపా'** దణ్డపాణికృప **'న భవిష్యతి'** ఉండదో **'తదా'** అప్పుడు 'సః' అతడు **'కాశీం'** కాశీని **'విహాయ'** విడిచి **'దేశాన్తరం ప్రతి'** కాశీ బయట వైపు **'యాతి'** వెళతాడు

ఎవనియందు అన్నివిధాలా దణ్డపాణికృప ఉండదో అప్పుడు అతడు కాశీని విడిచి, కాశీ బయటకి వెళతాడు.

पूजनीयः प्रयत्नेन दण्डपाणिर्मम प्रियः ।
काशीवासरतैर्नित्यमप्रमत्तैर्यथोचितम ॥ 82

పూజనీయః ప్రయత్నేన దణ్డపాణిర్మమ ప్రియః |
కాశీవాసరతైర్నిత్యమప్రమత్తైర్యథోచితమ్ || 82 ||

పూజనీయః, ప్రయత్నేన, దణ్డపాణిః, మమ, ప్రియః, కాశీవాసరతైః, నిత్యం, అప్రమత్తైః, యథా, ఉచితమ్

'కాశీవాసరతైః' కాశీవాసం మీద ప్రీతి కలిగినవారికి **'మమ'** నాకు **'ప్రియః'** ప్రియమైన **'దణ్డపాణిః'** దణ్డపాణి **'ప్రయత్నేన'** ప్రయత్నపూర్వముగా **'యథా ఉచితమ్'** ఏది ఉచితమో ఆ విధముగా **'నిత్యం'** సర్వదా **'అప్రమత్తైః'** జాగరూకులై **'పూజనీయః'** పూజనీయుడు

ఏది ఉచితమో ఆ విధముగా ప్రయత్నపూర్వముగా జాగరూకులై సర్వదా కాశీవాసం మీద ప్రీతి కలిగినవారిచేత నాకు ప్రియమైన దణ్డపాణి పూజనీయుడు.

दण्डपाणिप्रसादेन स्नानं भवति धीमताम् ।
ज्ञानवापीजले रम्ये सर्वपापापनोदने ॥ 83

దణ్డపాణిప్రసాదేన స్నానం భవతి ధీమతామ్ |
జ్ఞానవాపీజలే రమ్యే సర్వపాపాపనోదనే || 83 ||

దణ్డపాణిప్రసాదేన, స్నానం, భవతి, ధీమతామ్, జ్ఞానవాపీజలే, రమ్యే, సర్వపాప-అపనోదనే

'ధీమతామ్' ధీమంతులకు **'దణ్డపాణిప్రసాదేన'** దణ్డపాణి దయవలన **'రమ్యే'** రమ్యమైన **'సర్వపాప-అపనోదనే'** సర్వపాపములను తొలగించే **'జ్ఞానవాపీజలే'** జ్ఞానవాపీజలములలో **'స్నానం'** స్నానము **'భవతి'** జరుగుతుంది

ధీమంతులకు దణ్డపాణి దయవలన సర్వపాపములను తొలగించే రమ్యమైన జ్ఞానవాపీజలములలో స్నానము జరుగుతుంది.

शिवप्रियो दण्डपाणिः पूर्णभद्रसुतोऽनघः ।
यक्षेशः करुणासिन्धुर्धूतपापो गणेश्वरः ॥ 84

శివప్రియో దణ్డపాణిః పూర్ణభద్రసుతోఽనఘః |
యక్షేశః కరుణాసిన్ధుర్ధూతపాపో గణేశ్వరః || 84 ||

శివప్రియః, దణ్డపాణిః, పూర్ణభద్రసుతః, అనఘః, యక్షేశః, కరుణాసిన్ధుః, ధూతపాపః, గణేశ్వరః

'శివప్రియః' శివునికి ప్రియమైనవాడు, **'దణ్డపాణిః'** దండం చేతిలో ధరించినవాడు, **'పూర్ణభద్రసుతః'** పూర్ణభద్రుని సుతుడు, **'అనఘః'** పాపరహితుడు, **'యక్షేశః'** యక్షులకి ప్రభువు, **'కరుణాసిన్ధుః'** కరుణాసముద్రుడు, **'ధూతపాపః'** పాపములని కడిగేవాడు, **'గణేశ్వరః'** గణములకి ఈశ్వరుడు

శివునికి ప్రియమైనవాడు, దండం చేతిలో ధరించినవాడు, పూర్ణభద్రుని సుతుడు, పాపరహితుడు, యక్షులకి ప్రభువు, కరుణాసముద్రుడు, పాపములని కడిగేవాడు, గణములకి ఈశ్వరుడు

एतन्नामाष्टकेनैव प्रत्यहं शिवतत्परैः ।
पूजनीयः प्रयत्नेन काशीवासिभिरादरात् ॥ 85

ఏతన్నామాష్టేనైవ ప్రత్యహం శివతత్పరైః |
పూజనీయః ప్రయత్నేన కాశీవాసిభిరాదరాత్ || 85 ||

ఏతత్, నామ, అష్టేన, ఏవ, ప్రత్యహం, శివతత్పరైః, పూజనీయః, ప్రయత్నేన, కాశీవాసిభిః, ఆదరాత్

'శివతత్పరైః' శివుడిపట్ల పూర్తి భక్తి కలిగిన **'కాశీవాసిభిః'** కాశీవాసులు **'ఏతత్'** ఈ **'నామ-అష్టేన'** ఎనిమిది నామములతో **'ప్రయత్నేన'** ప్రయత్నపూర్వకముగా **'ప్రత్యహం'** ప్రతిరోజూ **'ఆదరాత్'** ఆదరముతో **'పూజనీయః'** (దణ్డపాణి) పూజింపబడాలి.

శివుడిపట్ల పూర్తి భక్తి కలిగిన కాశీవాసులు ఈ ఎనిమిది నామములతో ప్రయత్నపూర్వకముగా ప్రతిరోజూ ఆదరముతో దణ్డపాణి పూజింపబడాలి.

दण्डपाणिप्रसादार्थं काशीवासरतैर्नरैः ।
भोजनीयस्त्रयोदश्यां शैवः क्षीरादिसाधनैः ॥ 86

దణ్డపాణిప్రసాదార్థం కాశీవాసరతైర్నరైః |
భోజనీయస్త్రయోదశ్యాం శైవః క్షీరాదిసాధనైః || 86 ||

దణ్డపాణిప్రసాదార్థం, కాశీవాసరతైః, నరైః, భోజనీయః, త్రయోదశ్యాం, శైవః, క్షీరాదిసాధనైః

'కాశీవాసరతైః' కాశీ వాసం పట్ల ప్రీతి కలిగిన **'నరైః'** జనులచేత **'దణ్డపాణిప్రసాదార్థం'** దండపాణి అనుగ్రహార్ధం కోసం **'త్రయోదశ్యాం'** త్రయోదశిరోజు **'క్షీరాదిసాధనైః'** క్షీరముతో చేసిన వంటకాలతో **'శైవః'** శివభక్తులచేత **'భోజనీయః'** భుజింపచేయాలి.

కాశీ వాసం పట్ల ప్రీతి కలిగిన జనులచేత దండపాణి అనుగ్రహార్ధం కోసం త్రయోదశిరోజు క్షీరముతో చేసిన వంటకాలతో శివభక్తులచేత భుజింపచేయాలి.

नमन्ति मुनयस्सर्वे पूजयन्ति च तं द्विजाः ।
तस्यैवानुग्रहात्सर्वे काश्यां तिष्ठन्त्यनाकुलाः ॥ 87

నమన్తి మునయస్సర్వే పూజయన్తి చ తం ద్విజాః |
తస్యైవానుగ్రహాత్సర్వే కాశ్యాం తిష్ఠన్త్యనాకులాః || 87 ||

నమన్తి, మునయః, సర్వే, పూజయన్తి, చ, తం, ద్విజాః, తస్య, ఏవ, అనుగ్రహాత్, సర్వే, కాశ్యాం, తిష్ఠంతి, అనాకులాః

'మునయః' మునులు **'ద్విజాః'** ద్విజులు **'సర్వే'** అందరు **'తం'** అతణ్ణి **'నమన్తి'** నమస్కరిస్తారు **'చ'** మరియు **'పూజయన్తి'** పూజిస్తారు. **'తస్య'** అతని **'అనుగ్రహాత్'** అనుగ్రహం **'ఏవ'** వలననే **'కాశ్యాం'** కాశీలో **'సర్వే'** అందరూ **'అనాకులాః'** దిగ్భ్రాంతులు లేకుండా **'తిష్ఠంతి'** ఉంటారు.

మునులు ద్విజులు అందరు అతణ్ణి నమస్కరిస్తారు మరియు పూజిస్తారు. అతని అనుగ్రహం వలననే కాశీలో అందరూ దిగ్భ్రాంతులు లేకుండా ఉంటారు.

अयं यक्षकुलोत्पन्नो बालोऽपि मदनुग्रहात् ।
सामर्थ्यमीदृशं प्राप्य तिष्ठत्यतिबलान्वितः ॥ 88

అయం యక్షకులోత్పన్నో బాలోపి మదనుగ్రహాత్ |
సామర్ధ్యమీదృశం ప్రాప్య తిష్ఠత్యతిబలాన్వితః || 88 ||

అయం, యక్షకులోత్పన్నః, బాలః, అపి, మత్, అనుగ్రహాత్, సామర్థ్యం, ఈదృశం, ప్రాప్య, తిష్ఠతి, అతిబలాన్వితః

'అయం' ఇతను **'యక్షకులోత్పన్నః'** యక్షకులములో పిట్టిన **'బాలః'** బాలుడు **'అపి'** అయినప్పటికీ **'మత్'** నాయొక్క **'అనుగ్రహాత్'** అనుగ్రహం వలన **'ఈదృశం'** ఇటువంటి **'సామర్థ్యం'** సమర్థత **'ప్రాప్య'** పొంది **'అతిబలాన్వితః'** చాలా బలముతో **'తిష్ఠతి'** (కాశీలో) ఉన్నాడు.

ఇతను యక్షకులములో పిట్టిన బాలుడు అయినప్పటికీ నాయొక్క అనుగ్రహం వలన ఇటువంటి సమర్థత పొంది చాలా బలముతో (కాశీలో) ఉన్నాడు.

पूर्वपूर्वभवेष्वेवमनेनोग्रं तपः कृतम् ।
मामुद्दिश्यानिशं सम्यक्तत्फलं जातमीदृशम् ।। 89

పూర్వపూర్వభవేష్వేవమనేనోగ్రం తపః కృతమ్ |
మాముద్దిశ్యానిశం సమ్యక్తత్ఫలం జాతమిదృశమ్ || 89 ||

పూర్వపూర్వభవేషు, ఏవం, అనేన, ఉగ్రం, తపః, కృతమ్, మాం, ఉద్దిశ్య, అనిశం, సమ్యక్, తత్, ఫలం, జాతం, ఈదృశమ్

'పూర్వపూర్వభవేషు' పూర్వజన్మలలో **'మాం'** నన్ను **'ఉద్దిశ్య'** ఉద్దేశించి **'అనిశం'** ఎల్లవేళలా **'అనేన'** ఇతని చేత **'ఏవం'** ఇలా **'ఉగ్రం'** తీవ్రమైన **'తపః'** తపస్సు **'సమ్యక్'** బాగా **'కృతమ్'** చేయబడినది **'తత్'** దాని **'ఫలం'** ఫలము **'ఈదృశమ్'** ఈవిధముగా **'జాతం'** లభించినది.

పూర్వజన్మలలో నన్ను ఉద్దేశించి ఎల్లవేళలా ఇతని చేత ఇలా తీవ్రమైన తపస్సు బాగా చేయబడినది. దాని ఫలము ఈవిధముగా లభించినది.

यः कश्चिदस्ति सुभगे मद्भक्तो मत्परायणः ।
स सर्ववन्द्यः श्रेष्ठश्च भविष्यति न संशयः ।। 90

यः कश्चिदस्ति सुभगे मद्भक्तो मत्परायणः ।
स सर्ववन्द्यः श्रेष्टश्च भविश्यति न संशयः ॥ ९० ॥

యః కశ్చిదస్తి సుభగే మద్భక్తో మత్పరాయణః |
స సర్వవన్ద్యః శ్రేష్ఠశ్చ భవిష్యతి న సంశయః || 90 ||

యః, కశ్చిత్, అస్తి, సుభగే, మత్, భక్తః, మత్, పరాయణః, సః, సర్వవన్ద్యః, శ్రేష్ఠః, చ, భవిష్యతి, న, సంశయః

'యః కశ్చిత్' ఎవడైతే **'మత్'** నా యొక్క **'భక్తః'** భక్తుడు **'మత్ పరాయణః'** నన్ను పరమముగా బావిస్తాడో **'సః'** అతడు **'సుభగే'** ఓ! సుబగే! **'అస్తి'** అయి ఉంటాడు. **'న సంశయః'** సందేహము లేదు **'సః'** అతడు **'సర్వవన్ద్యః'** అందరిచే నమస్కరింపబడతాడు **'చ '** మరియు **'శ్రేష్ఠః'** శ్రేష్టుడు **'భవిష్యతి'** అవుతాడు.

ఓ! సుభగే! ఎవడైతే నా యొక్క భక్తుడు, నన్ను పరమముగా బావిస్తాడో, సందేహము లేదు, అతడు అందరిచే నమస్కరింపబడతాడు మరియు శ్రేష్టుడు అవుతాడు.

इदं मत्वैव मुनयो देवा यक्षा नरोत्तमाः ।
लिङ्गरूपिणमेकं मामर्चयन्ति दृढव्रताः ॥ 91

ఇదం మత్వైవ మునయో దేవా యక్షా నరోత్తమాః |
లిఙ్గరూపిణమేకం మామర్చయన్తి దృఢవ్రతాః || 91 ||

ఇదం, మత్వా, ఏవ, మునయః, దేవాః, యక్షాః, నరోత్తమాః, లిఙ్గరూపిణం, ఏకం, మాం, అర్చయన్తి, దృఢవ్రతాః

'ఇదం' ఇది **'మత్వా ఏవ'** అనుకునే **'మునయః'** మునులు **'దేవాః'** దేవతలు **'యక్షాః'** యక్షులు **'నరోత్తమాః'** నరులలో ఉత్తమమైనవారు **'దృఢవ్రతాః'** వ్రతనిష్ఠని తీవ్రముగా పాటించేవారు **'లిఙ్గరూపిణం'** లింగాకారములో ఉన్న **'మాం'** నన్ను **'ఏకం'** ఒకణ్ణి మాత్రమే **'అర్చయన్తి'** అర్చిస్తున్నారు

ఇది అనుకునే మునులు, దేవతలు, యక్షులు, నరులలో ఉత్తమమైనవారు, వ్రతనిష్ఠని తీవ్రముగా పాటించేవారు, లింగాకారములో ఉన్న నన్ను ఒకణ్ణి మాత్రమే అర్చిస్తున్నారు.

धृतत्रिपुण्ड्रा जितमानसार्था
मनुष्यदेवर्षिचरा निरीहाः ।
मामेकमीशं शरणं प्रपन्ना-
स्तिष्ठन्ति लिङ्गार्चनसक्तचित्ताः ॥ 92

ధృతత్రిపుణ్డ్రా జితమానసార్థా
మనుష్యదేవర్షిచరా నిరీహాః |
మామేకమీశం శరణం ప్రపన్నా-
స్తిష్ఠన్తి లిఙ్గార్చనసక్తచిత్తాః || 92 ||

ధృతత్రిపుణ్డ్రాః, జితమానసార్థాః, మనుష్యదేవర్షిచరా, నిరీహాః, మాం, ఏకం, ఈశం, శరణం, ప్రపన్నాః, తిష్ఠన్తి, లిఙ్గార్చనసక్తచిత్తాః

'ధృతత్రిపుణ్డ్రాః' త్రిపుండ్రములని ధరించినవారు **'జితమానసార్థాః'** మనస్సుని జయించినవారు **'నిరీహాః'** కొరికలు లేని వారు **'మనుష్యదేవర్షిచరా'** మనుష్యులు దేవతలు ఋషులు ఆచరించినది ఆచరించేవారు **'లిఙ్గార్చనసక్తచిత్తాః'** లింగ పూజ పట్ల ఆసక్తి కలిగిన వారు **'ఏకం'** ఒక్క **'ఈశం'** ఈశ్వరుణ్ణి **'మాం'** నన్ను **'శరణం ప్రపన్నాః'** శరణాగతులై **'తిష్ఠన్తి'** ఉంటారు.

త్రిపుండ్రములని ధరించినవారు, మనస్సుని జయించినవారు, కొరికలు లేని వారు, మనుష్యులు దేవతలు ఋషులు ఆచరించినది ఆచరించేవారు, లింగ పూజ పట్ల ఆసక్తి కలిగిన వారు, ఒక్క ఈశ్వరుణ్ణి నన్ను శరణాగతులై ఉంటారు.

శ్రీపార్వతి పలికెను – “ఓ! శివ! ఓ! ఆన్దమయ! ఓ! అనన్త! ఏ పుణ్యప్రభావముచేత శుభప్రదమైన జ్ఞానవాపీతీరమున దణ్డపాణి స్థిరముగా ఉన్నాడు.

ఓ! శఙ్కర! పూర్వం ఇతనిచేత ఏమి చేయబడినది? తపస్సు ఎలా చేయబడినది? పూర్వము ఇతని చేత ఎక్కడ ఉండబడినది? అది అంతా చెప్పు”.

శివుడు పలికెను - ఓ! శ్రేష్టమైన ముఖము కలిగినదానా! హరికేశవనము అనే పేరుగల రమ్యమైన, తొందరగా సిద్ధిని కలిగించే నా యొక్క విలాసాలకి ఆశ్రయమైన చోటు ఒకటి కాశిలో ఉన్నది.

ఆ వనాశ్రయము బిల్వము, మందారము, పున్నాగము, వక్క, లోద్దుగ, ద్రాక్ష, మామిడి, రుద్రాక్ష, దేవకాంచనం చెట్లతో చుట్టుముట్టబడినది.

ఖర్జూరము, కొబ్బరి, మామిడి, గన్నేరు చెట్లతో, నిమ్మ, బంగారురంగు ఫలములుగల(మామిడి), అరటి, తాటి, గుగ్గిలము వంటి చెట్లతో బాగా చుట్టుముట్టబడినది ప్రకాశవంతమైనది.

అడివిమామిడి, అర్జున వృక్షం(తెల్ల మద్ది), రావి, మొగలి మొదలైన చెట్లతో మరియు బహువిధములైన తీగలతో చుట్టుముట్టబడి ప్రకాశిస్తున్నది.

అనేక ప్రకారముల లతలగుంపులతో, మండపములా పాకిన తీగలతో, కంటికి ఇంపుగా, వసంత ఇత్యాది ప్రముఖమైన అనేక ఋతువులచేత ఎల్లప్పుడూ ఆశ్రయమైనది.

వివిధములైన అనేక పుష్పములతో వ్యాపించిన ప్రాంగణం, అనేకములైన వివిధములైన ఫలములతో పరిపూర్ణముగా ఎల్లవేళలా మంగళకరమైన శబ్దముతో నీడతో పాపములను నశింపచేసే విధముగా ఉన్నది.

ఓ! ప్రియమైనదానా! ఇలాంటి రమ్యమైన వనములో బంగారు రేకులతో రత్నములతో నిర్మించినమెట్లతో సరస్సు ఉత్పన్నమైనది.

చంచల నిర్మల తరంగముల గుంపులతో వ్యాపించిన, చుట్టూ ఎల్లవేళలా పుష్పొడితో ఉన్న ఆ సరస్సు దేవశ్రేష్టులతో అర్చింపబడుతున్నది.

శివభక్తులు శివునియందే ఆసక్తులై శరీరానికి భస్మము అలదుకున్న, నుదుట త్రిపుండ్రములను ధరించినవారు దాని పరిసరములలో నీటిని ఆశ్రయించి ఉంటారు.

వారు, ఎల్లవేళలా రుద్రాక్షమాలలు ఆభరణములగా ధరించినవారు, శివనామం అనే అమృతముపై ఉత్సుకత కలిగినవారు, శివుడే ఏకైక దేవుడు అనే భావము కలిగినవారు, నిర్మలులు, శివాచారములయందు ఆసక్తి కలిగినవారు.

శివుని అర్చించేవారు, శివుడేశరణు అని తలచేవారు, శుద్ధులు, పఞ్చాక్షరపరాయణులు, ఏ కల్మషములు లేనివారు, ఏ భయము బాధ లేని వారు అక్కడ ఉంటారు.

వారు శివారాధనపట్ల ఆసక్తులు, శివశాస్త్రములలో ఉత్కృష్టులు, ఎల్లప్పుడూ పఞ్చాగ్నిమధ్యలో ఉంటూ తపస్సుని ఆచరించేవారు.

వారు కాశిలో మరణించాలి అనే కోరికతో శివారాధనపట్ల ఆసక్తులై, శివశాస్త్రములలో ఉత్కృష్టులై, ఎల్లప్పుడూ పఞ్చాగ్నిమధ్యలో ఉంటూ తపస్సుని ఆచరిస్తారు.

లెక్కలేనంతమంది ఇంద్రియాలని వశం చేసుకున్నవారు ఎల్లప్పుడూ తపస్సు చేస్తూ ఉంటారు. వారిలో కొంతమంది ఎండిపోయిన ఆకులని తినేవారు, కొంతమంది జలబిందువులని మాత్రమే సేవించేవారు.

వారిలో కొందరు వాయుభక్షకులు కొందరు ఉపవసిస్తూ ఉన్నవారు. వారు శివునియందు ప్రీతికలిగినవారు శుద్ధమైన అంతఃకరణం కలిగినవారు పవిత్రులు శివతత్త్వం ఒకటే చింతన చేసేవారు.

అక్కడే నిర్మలమైన మంగళకరమైన చోటులో ఈ దృఢసంకల్పం కలిగిన ఐదుసంవత్సరముల బాలుడు తపస్సు ఆచరించెను.

పూర్వము ఇతని చేతనే రమ్యమైన వివిధలోహములతోప్రకాశిస్తున్న హిమాలయపర్వతముమీద ఆనందముతో మహాతీవ్రమైన తపస్సు చేయబడినది.

అతడు కోటియుగముల కాలం పాటు పంచ అగ్నుల మధ్య ఉంటూ ఎల్లప్పుడూ రుద్రాధ్యాయము జపించడంలో ఆసక్తి కలిగి శివలింగాన్నే పూజిస్తూ ఉండేవాడు.

ఎల్లవేళలా ఒక్క కాలి మీద నిలబడి, అరమోడ్చిన కళ్ళతో నిస్సంగుడై శివునిధ్యానిస్తూ ఘోరమైన తపస్సుని చేసెను.

సర్వోత్తముడు, వేదవేద్యుడు, అన్నిటికీ ఆధారమైనవాడు, జగత్తుకి ప్రభువు, అవ్యయుడు, మహాదేవుడు అయిన గౌరీరమణుని మాత్రమే ధ్యానిస్తూ ఉన్నాడు.

పగలు రాత్రి చేస్తున్న ఆ ఘోరతపస్సుచేత అన్ని జీవములు భీతిల్లి తలలువంచి చేతులు జోడించి నమస్కరిస్తూ ఉండిపోయాయి.

పుష్పములగుత్తులతో ఉన్న చెట్లు లింగపూజపై ఆసక్తి కలిగిన అతనిని చూసి వణికినట్టు అయినవి. ఆ (అవి) చెట్లు అన్నీ వాటంత అవే నమస్కరిస్తున్నవి.

ఓ! కమలలోచనా! కమలములవంటి కన్నులు కలదానా! ఎల్లప్పుడూ అగ్నులు వాటంతట అవే బాగా జ్వలించేవి. అతని తపస్సు యొక్క ప్రభావానికి భయపడి ఆ అగ్నులు ఎల్లవేళలా జ్వలిస్తునే ఉన్నాయి.

ఇలా లిఙ్గార్చనపైనే ప్రీతి కలిగినందువలన ఈ విధమైన బాలునిచేత బహువిధములగా ఘోరమైన తపస్సు చేయబడి తనచేత నిశ్చయమైన సంతోషము ఉంచబడినది.

ఓ! వరవర్ణిని! అందువలన ఒకప్పుడు నాచేత నందీశ్వరుని మీద ఎక్కి వెళ్ళబడినది. అటుపిమ్మట తనచేత నాకు శుభమైన పూజ చేయబడినది.

అతని చేత బహువిధములుగా సంతోషముగా స్తోత్రము చేయబడినది, మరియు నమస్కారములు చేయబడినవి. శివునియందు దృఢమైన భక్తి ఉండాలి అని వరము కూడా అతని చేత అడగబడినది.

నాచేత ఆదరముగా అతనికి వరము ఇవ్వబడినది. నిర్మలుడైన మౌనవ్రతపరాయణుడు అయిన అతను మళ్ళీ నిరంతరం తపస్సు చేసెను.

ఓ! ప్రియమైనదానా! ఉత్కృష్టమైన తపస్సు మరియు చాలా కాలం తపస్సు చేయబడినది. అందుకు మళ్ళీ నాచేత అక్కడికి వెళ్ళ బడినది. అతని చేత అర్చింపబడ్డాను.

అప్పుడు తపస్వీ, జితేంద్రుడు, శివుడే ఏకశరణ్యుడుఅని భావించేవాడు, శుద్ధుడు, పఞ్చాక్షరపరాయణుడు అయిన అతడు నాచేత అడగబడ్డాడు.

ఎందుకు ఘోరతరమైన తపస్సు ఎల్లవేళలా నీచేత చేయబడుతున్నది. నీయొక్క పరమమైన ప్రియమైన వరము ఏమిటి ? కోరుకో! దానిని ఇస్తాను.

అని అడగబడినప్పుడు, అతను కూడా కాశీప్రాప్తి అనే శోభ సంతోషము మనస్సులో లేదు. అది కావాలి అనే ఉత్తమైన వరమును కోరుకున్నాడు.

ఓ! దేవి! ఆ చెప్పబడిన వచనము విని, మళ్ళీ మళ్ళీ అలోచించి, మరియు అతనిని తృప్తిపరచడానికి, నాచేత ఉత్తమైన వరము ఇవ్వబడినది.

నీ చేత ఇలాగే మహాఘోరమైన తపస్సు ఇప్పటినుంచి మరి వేయి జన్మల చేయబడితే, తరవాత కాశీ ప్రాప్తిస్తుంది.

ఓ! అనఘ! పాపరహితుడా! మనస్సుని లొంగదీసుకున్నవారై అటుపిమ్మట స్వధర్మముతో కాశిలో ఉండి అక్కడ మరల ఘోరమైన తపస్సు చేస్తావు.

అటుపిమ్మట అతనికి పూర్వజన్మస్మృతి అనే వరము ఇవ్వబడినది. దానితో అతడు ప్రతిజన్మలో చాలా చాలా ఘోరమైన తపస్సు చేయసాగెను.

తరవాత ఆ బాలుడు ఈ కాశిని పొంది విఘ్నములు బాధించినప్పటికీ ఇక్కడ (కాశిలో) సాటిలేని మిక్కిలి తపస్సుని ఆచరించెను.

మునులు ఉత్తమమైన బాలుణ్ణి చూసి ఆశ్చర్యాన్ని పొందారు. అసలు మునులు బ్రహ్మావాదినులు అందరూ అతని వలననే సిగ్గుపడ్డారు.

అరమోడ్చిన కళ్లతోనున్న, దృఢసంకల్పం కలిగిన, శివునియందు ప్రీతి కలిగిన అతణ్ణి చూసి, మునులు అందరూ మళ్ళీ మళ్ళీ నమస్కరించారు.

ఎముకలు మాత్రమే మిగిలిన శరీరముతో ఉన్న, లిఙ్గాభ్యర్చనతత్పరుణ్ణి చూస్తూనే అన్ని జీవులు ప్రతిరోజు కూడా మళ్ళీ నమస్కరించాయి.

దేవతలు, సిద్ధులు, గంధర్వులు, యక్షులు మొదలైన వారు మాటిమాటికీ పూజిస్తున్నారు చేతులు జోడించుకుని అతణ్ణి మాటిమాటికీ పూజిస్తున్నారు నమస్కరిస్తున్న వానిని గూర్చి(అతని వద్ద) పూజిస్తూ నివసిస్తున్నారు.

లింగపూజయే పరమముగా భావించిన అతడు శుభంకరమైన హరికేశ వనములో బహు విఘ్నములను నిగ్రహించుకుని తీవ్రమైన తపస్సు ఆచరించెను.

ఇలా ఉంటున్న అతని దగ్గరకి నాచేత ప్రేమతో మళ్ళీ వెళ్ళబడినది. ఆ బాలకుడైతే అక్కడ వచ్చిన నన్ను చూసి నిజంగా స్తుతించాడు.

దణ్డపాణి అంటున్నాడు - హే! విశ్వేశ! హే! ప్రథమగణాలకి ఈశ్వరుడా! వృషభములకి అధిపతిని వాహనముగా కలిగినవాడా! వేదము చేత తెలుసుకోగలిగేవాడా ఓ! జగన్నాథ ! రుద్రుని యొక్క కోపానికి నమస్కారము.

కాలకూటాన్ని నశింపచేసేవాడా! శ్రీమన్! కాలకాల! కృపానిధే! శ్రీనీలకణ్ఠ! కామారే! ఇంక నీ బాణములకు నమస్కారము.

హే! త్రిశూలపాణిన్! హే! సర్వాత్మన్!హే! దీనబన్ధో! హే!దిగమ్బర! హే! సర్వాధార! హే! సురాధీశ! నీ ధనస్సుకి నమస్కారము ఉండుగాక.

పినాకపాణే! దేవేశ! సర్వదేవోత్తమ! ప్రభో! అనాదినిధన! అనన్త! నీ బాహువులకి ఇంక నమస్కారం.

వాంఛలు లేనివాడా! ఆధారం అవసరములేని వాడా! దోషములేని వాడా! రోగరహితుడా! కళంకములేనివాడా! నొప్పి బాధా లేనివాడా! సోముడికి ఎల్లవేళలా నీకు నమస్కారము.

ఉపనిషత్తుల ద్వారానే తెలియబడేవాడా! దేవతల ఏకైకబంధువా! మూడు అగ్నులగా కాలముగా వ్యక్తబడేవాడా! త్రిపురాలని అంతం చేసినవాడా ఓ! ఈశా! అనంతమైన కల్యాణగుణముల యొక్క సముద్రమువంటివాడా! ఆద్యుడా! ఇలాంటి రుద్రునికి దేవునకి అయిన నీకు నమస్కారము.

సూక్ష్మానికన్నా సూక్ష్మమైనవాడా పెద్దదానికన్నా పెద్దదైనవాడా! నువ్వు నిశ్చయముగా గౌరవించదగినవాడవు, జగత్తుకు కారణమైనవాడా! అందరికన్నా అధికుడవు అందరికీ ఆశాజనకుడవు ఉత్కృష్టమైనవాటికన్నా ఉత్కృష్టమైన ఓ! ఈశ! తామ్రవర్ణముకలిగిన ప్రకాశస్వరూపుడకు నమస్కారము, నీకు నమస్కారము.

ఓ! అనన్త! నీ నుండి గత్తు యొక్క ఉత్పత్తి జరుగుతుంది. నీ నుండి జగత్తు యొక్క స్థితి జరుగుతుంది. ఓ! చంద్రశేఖరా! నీ యందు మాత్రమే జగత్తు లయం ప్రాప్తిస్తుంది. వృషభమునకు దేవునకి నమస్కారము, నీకు నమస్కారము.

నువ్వు మాత్రమే యజ్ఞాది కర్మలకు ఫలప్రదాతవు. నువ్వు మాత్రమే ఉత్తమశైవుల ధర్మాన్ని రక్షించేవాడవు నువ్వు మాత్రమే వివిధముల సృష్టులకు కర్తవు. ఉగ్రునకి భాసించేవాడికి నమస్కారము. నీకు నమస్కారము.

లోకములో నీ కన్నా గొప్పది కొంచెం కూడా లేదు. నిన్నే ఉత్తముడిగా వేదములు స్మరిస్తాయి. శాంతస్వరూపుడవైన నిన్నే శరణు వేడుకుంటున్నాను, భయంకరుడవైన ప్రకాశస్వరూపడవైన నీకు నమస్కారము.

నీవే మునుల మనస్సు అనే సరోవరంలో ఉన్న కమలానివి, నీవే పూర్ణుడవు అనాది పురుషుడవు. సుఖాన్ని ఇచ్చే నీకు ఎల్లవేళలా నమస్కరిస్తున్నాను.

మహర్షులు నిన్ను అనంతుడవని ఆది అంతము లేనివాడవని ఘోషిస్తారు. నీవే కర్మల ఫలమువు. అలాంటి శంకరుడవైన(శుభమును చేసే) నీకు నమస్కారము.

నీవే భక్తులకు మందారకల్పవృక్షానివి, దేవతలచే పూజింపబడేవాడివి, నీవే వరప్రదాతవు ఎల్లవేళలా అభీష్టములు ఇచ్చేవాడివి. అలాంటి మహాదేవునకు నీకు నమస్కారము.

అన్నీ వేదములూ నిన్నే అనంతుడవని, ఈశానుడవని, జగదీశ్వరుడివి అని అంటున్నాయి. అలాంటి మహేశ్వరుడవు నిన్ను నేను నమస్కరిస్తున్నాను.

ఓ! మహాదేవా! నీవు యదార్థముగా దేనిలాగా ఉంటావో నాకు తెలవదు. ఓ! శివా! వేదముల చేత కూడా నీయొక్క స్వరూపము తెలియబడుటలేదు. ఈశానుడివైన నీవలన, నీ వాడిగా నేను ఉన్నాను.

ఓ! ఈశా! నీకు అన్యమైన దానిని భజించను, నీకు అన్యమైన దానిని నేను వినను. ఓ! ఈశా! నీకు అన్యమైన దానిని స్మరించను నీకు అన్యమైన దానిని నేను భజించను.

శివునికి అన్యమైనదానిని పూజించను, శివునికి అన్యమైనది పూజించదగ్గదే కాదు. శివునికి అన్యమైనదానిని పూజించను శివునికి అన్యమైనదానిని చింతన కూడా చేయను.

ఓ! మహాదేవా! చేతలతో మనస్సుతో వాక్కుతో నిన్నే శరణు చేరాను. ఓ! శఙ్కరా! సేవకుని వలే నన్ను స్వీకరించు/ అంగీకరించు.

ఓ! పరమేశ్వరా! ఇవ్వాళ శుద్ధుడనయ్యాను, పుణ్యమైన శరీరముకలవాడిని అయ్యాను, ధన్యుడను అయ్యాను ఎందువలన అంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

పూర్వము అహర్నిశలు చేసిన తపస్సు ఇవ్వాళే ఫలించినది. ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

పూర్వము ఆదరభావముతో ఏ లిఙ్గపూజ చేయబడినదో అది ఫలించినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

నా తల్లి ధన్యురాలు అయ్యారు, నా తండ్రి ధన్యులు అయ్యారు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

నా వంశములో పుట్టినవారు అందరూ ధన్యులు, నా యొక్క వంశం ధన్యము ఉత్తమమైనది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

శుద్ధముగా శృతిసమ్మతముగా జపించబడిన పఞ్చాక్షరము ఫలించినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

ఓ! సదాశివా! పూర్వము ఆర్జించిన పుణ్యములు ఫలించినవి, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

సాధారణంగా ఏకాలములో వెలిగించిన అగ్నులు ఆకాలములో విలిగించబడి ప్రీతిచెందినవి ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

సాధారణంగా ఏకాలములో చేయవసినవి ఆ కాలములో వెలిగించిన అగ్నులు ప్రీతిచెందినవి ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది. ఓ! విభో! సాధారణంగా

ఋషులు పితరులు సాధ్యులు ఇప్పుడు ప్రీతిచెందారు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

ఇలాంటి నా భాగ్యము వేరే వారికి లేదు, ఈ భాగ్యానికి అంతము లేదు, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

ఈ భాగ్యము యొక్క పక్వత, హితము చేయుటకే జరిగినది, ఎందుకంటే ఓ! శివా! నాచేత నీయొక్క పాదము అనే కమలము చూడబడినది.

ఆ బాలుడు ఇలా విధములుగా స్తుతించి, మళ్ళీ మళ్ళీ ప్రణామాలు చేసి మరియు చేతులుజోడించి, మనస్సంతా సంతోషముతో ఉన్నవాడై నిలబడిపోయెను.

ఓ! మనోరమా! ఎముకలు మాత్రమే మిగిలిన అతని శరీరము నాచేత స్పర్శించబడినది, అప్పుడు అతనికి గాణపత్యం కూడా ప్రేమతో నాచేత ఇవ్వబడినది.

జ్ఞానవాపిని రక్షించడానికి దాని తీరమున నా చేత స్థాపింపబడ్డాడు. దాని తరవాత మరొక వరము కూడా సంతోషముతో నాచేత ఇవ్వబడినది.

ఓ! వరాననా! నీ చేత (ఆ బాలకుని చేత) చేయబడిన పవిత్రమైన స్తోత్రం ప్రతిరోజూ శుచిగా ఎవడు చదువుతాడో అతనికి కాశీవాసం లభిస్తుంది అని వరాన్ని ఇచ్చాను.

మిక్కిలి సంతోషించిన పూర్ణభద్రునికుమారుడుకు అయిన ఆ పిల్లవాడు అప్పటినుంచి బంగారు దండం ధరించి దాని తీరమున ఉన్నాడు.

శివుని ద్వేషించేవారు లోకము అతనిచేతనే ఎప్పుడూ దెబ్బలు కొట్టబడతారు. బ్రహ్మాదులు ఇప్పుడు కూడా శుభములలో ముందు అతణ్ణి అర్చిస్తారు.

అతను కేవలం కోపిస్తే, కాశీ వియోగం జరుగుతుంది, మరియు మునులని మానవులని దేవతలని కూడా అతను శిక్షించేవాడు.

ఎవనియందు అన్నివిధాలా దణ్డపాణికృప ఉండదో అప్పుడు అతడు కాశీని విడిచి, కాశీ బయటకి వెళతాడు.

ఏది ఉచితమో ఆ విధముగా ప్రయత్నపూర్వముగా జాగరూకులై సర్వదా కాశీవాసం మీద ప్రీతి కలిగినవారిచేత నాకు ప్రియమైన దణ్డపాణి పూజనీయుడు.

ధీమంతులకు దణ్డపాణి దయవలన సర్వపాపములను తొలగించే రమ్యమైన జ్ఞానవాపీజలములలో స్నానము జరుగుతుంది.

శివునికి ప్రియమైనవాడు, దండం చేతిలో ధరించినవాడు, పూర్ణభద్రుని సుతుడు, పాపరహితుడు, యక్షులకి ప్రభువు, కరుణాసముద్రుడు, పాపములని కడిగేవాడు, గణములకి ఈశ్వరుడు.

శివుడిపట్ల పూర్తి భక్తి కలిగిన కాశీవాసులు ఈ ఎనిమిది నామములతో ప్రయత్నపూర్వకముగా ప్రతిరోజూ ఆదరముతో దణ్డపాణి పూజింపబడాలి.

కాశీ వాసం పట్ల ప్రీతి కలిగిన జనులచేత దండపాణి అనుగ్రహార్థం కోసం త్రయోదశిరోజు క్షీరముతో చేసిన వంటకాలతో శివభక్తులచేత భుజింపచేయాలి.

మునులు ద్విజులు అందరు అతణ్ణి నమస్కరిస్తారు మరియు పూజిస్తారు. అతని అనుగ్రహం వలననే కాశీలో అందరూ దిగ్భ్రాంతులు లేకుండా ఉంటారు.

ఇతను యక్షకులములో పిట్టిన బాలుడు అయినప్పటికీ నాయొక్క అనుగ్రహం వలన ఇటువంటి సమర్ధత పొంది చాలా బలముతో (కాశీలో) ఉన్నాడు.

పూర్వజన్మలలో నన్ను ఉద్దేశించి ఎల్లవేళలా ఇతని చేత ఇలా తీవ్రమైన తపస్సు బాగా చేయబడినది. దాని ఫలము ఈవిధముగా లభించినది.

ఓ! సుభగే! ఎవడైతే నా యొక్క భక్తుడు, నన్ను పరమముగా భావిస్తాడో, సందేహము లేదు, అతడు అందరిచే నమస్కరింపబడతాడు మరియు శ్రేష్టుడు అవుతాడు.

ఇది అనుకునే మునులు, దేవతలు, యక్షులు, నరులలో ఉత్తమమైనవారు, వ్రతనిష్ఠని తీవ్రముగా పాటించేవారు, లింగాకారములో ఉన్న నన్ను ఒకణ్ణి మాత్రమే అర్చిస్తున్నారు.

త్రిపుండ్రములని ధరించినవారు, మనస్సుని జయించినవారు, కోరికలు లేని వారు, మనుష్యులు దేవతలు ఋషులు ఆచరించినది ఆచరించేవారు, లింగ పూజ పట్ల ఆసక్తి కలిగిన వారు, ఒక్క ఈశ్వరుణ్ణి నన్ను శరణాగతులై ఉంటారు.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు